SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55. సంచిక 168

విజయవాడ, బుధవారం 18—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం ✻✻✻ 6 పుటలు : 12 పైసలు



ఆహారధాన్యాల ధరల నిరోధానికి నిర్దిష్టచర్యలు: ప్రభుత్వ ఆలోచన

22 న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

జొన్నలకు కంట్రోల్ ధర: ఆహారసంస్థ బియ్యం ధర పెంచడానికి తిరస్కృతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 17

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితుల దృష్ట్యా వచ్చేవారంలో ఆహారధాన్యాల ధరల పెరుగుదలను నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది.

ఈ సందర్భంలోనే నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నివాసం ఆనంద నిలయంలో 5 గంటల సేపు మంత్రుల యిష్టాగోష్ఠి సమాలోచనలు జరిగాయి. ఇందులో ఆహారధాన్యాలు, చక్కెర, ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని గూర్చి ప్రధానంగా చర్చలు జరిగాయి.

బియ్యం ధరలను అదుపులో ఉంచడానికి గిడ్డంగులలో ఉంచిన బియ్యానికి నెలకు అదనంగా ఒక క్వింటాలుకు ఒక రూపాయి చొప్పున యివ్వాలని ఆహార సంస్థ చేసిన అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని చర్చల అనంతరం రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు. ఏ పరిస్థితులలోను ధరలు పెరగడానికి వీలులేదని మంత్రి శ్రీ రాజు అన్నారు.

ధరలు పెరగకుండా ఉండడానికి సరిహద్దులలో దొంగ రవాణా నిరోధక చర్యలు తీవ్రం చేస్తున్నామని, మార్కెట్లోకి సరకు ఎక్కువగా వచ్చేట్లు చూస్తామని, చౌక ధర దుకాణాలు గ్రామీణ ప్రాంతాలలో పెడతామని కూడా చెప్పారు.

ఎర్రజొన్నలు కిలో 55 పైసలకు మించి అమ్మరాదని, ప్రభుత్వం నిర్దేశించిందని శ్రీ రాజు అన్నారు. మధ్యప్రదేశ్ నుంచి రానున్న తెల్లజొన్నలను కిలో 75 పైసలకు మించి అమ్మకుండా చెయ్యాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన తెలిపారు.

23, 24 తేదీలలో జరిగే రాష్ట్ర ఆహార మంత్రుల సమావేశానికి హాజరవడానికి శ్రీరాజు సెప్టెంబరు 22న ఢిల్లీ వెడుతున్నారు. వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి కూడా వెడుతున్నారు.

రాష్ట్ర మంత్రి వర్గం సెప్టెంబరు 22న సమావేశమై ఆహార ధాన్యాల ధరలను గూర్చి, వచ్చే ఏడాది అవలంబించవలసిన వైఖరిని గూర్చి ఖరారు నిర్ణయం చేస్తుంది.

రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితులు దృష్ట్యా వచ్చే ఏడాదికి రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులు, గతంలో వలె జరగక పోవచ్చునని, బహుశా, యితర ప్రాంతాల నుంచి దిగుమతులు కూడా అవసరమని, ప్రభుత్వప్రతినిధి ఒకరు అన్నారు.

మధ్యప్రదేశ్ నుంచి 50 వేల టన్నుల తెల్ల జొన్నలు రాష్ట్రానికి వస్తున్నాయి.

—:o:—

సమ్మెదృష్ట్యా ఉద్యోగుల అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—గురువారం నాడు కేంద్రఉద్యోగులు చేయనున్న సమ్మెకు సంబంధించిన కార్యకలాపాలను నిరోధించడానికి జలంధర్‌లో తంతి, తపాలా శాఖకు చెందిన ఏడుగురు ఉద్యోగులను నేడు అరెస్టుచేశారు.

సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన తర్వాత జరిగిన మొదటి అరెస్టులు ఇవే. అయితే 16 మంది ఉద్యోగులను అరెస్టు చేసినట్లు తంతి, తపాలా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రకటించింది.

జలంధర్‌లోని కేంద్ర కార్యాలయాలను పోలీసులు కాపలా కాస్తున్నారు.

బొంబాయిలో జరిగిన మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశం సమ్మెను వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సమ్మెసందర్భంలో అరెస్టయిన తాత్కాలికోద్యోగుల బర్తరఫ్

అన్ని శాఖలకు కేంద్రం ఆదేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:

సెప్టెంబరు 19వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగులు తలపెట్టిన సమ్మె సందర్భంలో నేరారోపణపై తాత్కాలిక ఉద్యోగులు అరెస్టు అయితే వారిని తక్షణమే బర్తరఫ్ చేయబోతున్నట్లు తెలుస్తున్నది.

ఈ మేరకు కేంద్ర మంత్రిత్వశాఖలకు, కార్యాలయాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

బర్తరఫ్ చేయబడే తాత్కాలిక ఉద్యోగులకు నిబంధనావళి ప్రకారం నోటీసుకు బదులుగా జీతం యిస్తారు.

తాత్కాలిక ఉద్యోగులను ఒక నెల నోటీసు యిచ్చి ఎప్పుడైనా బర్తరఫ్ చేయటానికి నిబంధనలలో వీలున్నది. బర్తరఫ్ నోటీసులో ఎటువంటి కారణాలు కూడ పేర్కొనవలసరంలేదు.

ఆర్డినెన్సు సైఫీల్లో హైకోర్టుకు రిట్

సెప్టెంబర్ 19వ తేదీన కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెను నిషేధిస్తూ జారీ చేయబడిన ఆర్డినెన్సు సవాలు చేస్తూ ప్రభుత్వోద్యోగుల జాతీయ పోరమ్ అర్బిట్రేటింగ్ కార్యదర్శి శ్రీ వైకుంఠనాథ్‌శర్మ నేడు ఢిల్లీ హైకోర్టులో రిట్‌దరఖాస్తు దాఖలు చేశారు.

రాజ్యాంగంలోని 226 అధికరణం క్రింద రిట్ ధరఖాస్తు దాఖలు చేశారు. ఆర్డినెన్సు అమలు కాకుండా స్టే ఉత్తర్వు జారీ చేయాలని కూడ దరఖాస్తుదారు కోరారు.

రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు రాజ్యాంగ విరుద్ధమని శ్రీ శర్మ తన ధరఖాస్తులో పేర్కొన్నారు.

—:o:—

అగి ప్రమాదంలో వృద్ధురాలి మృతి

హైదరాబాద్, సెప్టెంబరు 17: తూర్పు గోదావరిజిల్లా తాళ్లూరు గ్రామంలో గత ఆదివారంనాడు లగ్గపుసమూదం సంభవించి 70 సంవత్సరాల వృద్ధురాలు మరణించిందని, 60 ఇండ్లు దగ్ధమైనవని నేడిక్కడకు అధికారపూర్వకంగా అందిన వార్తలు తెలుస్తున్నవి.

వరద నిరోధ పథకాలకు 4వ ప్రణాళికలో రు. 400 కోట్లు

కేంద్రానికి సిఫారసు: ఆంధ్ర ప్రదేశ్‌కు రు. 27 కోట్లు: మంత్రి సిద్ధారెడ్డి హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

దేశానికంతకూ సంబంధించి వరదనిరోధ పథకాలకు, డ్రయినేజ్ పథకాలకు నాలుగవ ప్రణాళికలో రు. 400 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర వరద నిరోధక బోర్డు సిఫార్సుచేసింది దీనిలో ఆంధ్రకు రు. 27 కోట్లు ప్రత్యేకించినట్లు తెలుస్తోంది.

ఈ బోర్డు సమావేశం కేంద్ర పారుదల, విద్యుత్‌శాఖమంత్రి డాక్టర్ కె.ఎల్. రావు అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగింది.

వరద నిరోధ పథకాలకు సంబంధించిన ఖర్చును రాష్ట్రాలు, కేంద్రము సమానంగా భరించాలనీ, డ్రయినేజి పథకాల ఖర్చును రాష్ట్రాలు, కేంద్రము, యీ పథకాల వల్ల ప్రయోజనాలు పొందేవారు సమానంగా భరించాలనీ కూడా బోర్డు సూచించింది.

బోర్డు నిర్ణయాలకు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ కీలా సిద్ధారెడ్డి హర్షాన్ని వ్యక్తంచేస్తూ ఇందువల్ల ఏటా వరదలవల్ల కలిగే విపరీతమైన నష్టాన్ని నివారించే వీలు చాలావరకు కలుగుతుందని చెప్పారు. డ్రయినేజి సెస్సు వసూలుకు ఆంధ్ర యిదివరలోనే శాసనంచేసింది. బోర్డు సిఫార్సులను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించగానే అందుకు ఆంధ్ర సత్వర చర్యలు తీసుకుంటుందన్నారు.

—:o:—

ఒక్కరోజు సమ్మెవల్ల కలిగే నష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17—కేంద్ర ప్రభుత్వోద్యోగులు గురువారంనాడు సంకల్పించిన ఒక రోజు సమ్మెవల్ల తీవ్ర నష్టంసంభవించగలదని అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం, ఆహార సంస్థ కూడా 30 వేల లక్షల ఆహార ధాన్యాల రవాణా నిలిచిపోయి, దుర్భిక్ష, వరద బాధిత ప్రాంతాలలోని ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వీరు అంచనా వేస్తున్నారు.

ఈ సమ్మెవల్ల 550 వేల టన్నుల సరకు రవాణా చేసే 5 వేల గూడ్సు రైళ్లు ఆగిపోతాయని కూడా తెలుస్తోంది.

దేషనింగ్ వున్న ప్రాంతాలలో ప్రజలకు గాను ఆహార ధాన్యాలు, రైతులకివినియోగానికి అవసరమైన వస్తువులు మందులు, వస్త్రాలు, గృహ పారిశ్రామిక వినియోగానికి బొగ్గు, టక్కు కర్మాగారాలకు దుక్కు ఇనుము ఎగుమతులకు ఇనుము ఇతర వస్తువులు లోడింగ్ జరగక పోవచ్చునని భయపడుతున్నారు.

రైళ్లు ఒకరోజు ఆగిపోవడంవల్ల 2.5 కోట్ల రూపాయల నష్టం సంభవించగలదని, 62 లక్షల మంది ప్రయాణికులను నేరవేసే 5700 రైళ్లు నిలిపోయి తీవ్ర ఇబ్బంది కలగగలదని, చాలామంది ప్రయాణికులు హార్డ్‌మధ్యంలోగాని లేక చిన్న స్టేషన్ వద్ద కాని నిలిచిపోయే పరిస్థితి ఏర్పడవచ్చునని తెలుస్తున్నది.

తంతి, తపాలా సిబ్బంది ఒకరోజు సమ్మెవల్ల 1.5 కోట్ల ఉత్తరాలు, 120 వేల టెలిగ్రాములు, 30 వేల ట్రంక్‌కాల్స్, 7 లక్షల రూపాయల విలువగల పోస్టల్‌ఆర్డర్ల విక్రయం నిలిచిపోతాయి.

ఆయిల్‌రిఫైనరీలలో నష్టం సుమారు కోటి రూపాయల దాకా వుండవచ్చు.

కేంద్ర మంత్రి పదవి

తనకు తెలియదని వి. బి. రాజు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 17: తాము కేంద్రమంత్రివర్గంలోకి వెడతానని వేసిన వార్తను గూర్చి తనకేమీ తెలియదని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు యిప్పుడు అన్నారు.

ఇది నిరాధారమని ఆయన సన్నిహితులు అన్నారు.

శ్రీ రాజుగారిని కేంద్రానికి పంపడానికి ముఖ్యమంత్రి సంసిద్ధతను తెలిపారనే వార్తను గూర్చి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిని అడుగగా, "అట్టి ఆ వార్త సరికాదు" అన్నారు.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, సెప్టెంబరు 17: జంటనగరాలలోని మున్సిపల్ పరిమితులలో పూరేగింపులను, అయిదుగురు అంతకంటే ఎక్కువ మంది సమావేశం కావడాన్ని హైదరాబాద్ నగరపోలీసు చట్టంలోని 22వ సెక్షన్ (ఎ) కింద నిషేధిస్తూ పోలీసు కమిషనర్ నిషేధపుత్తర్వులు జారీ చేశారు.

రేపు ఉదయం ఆరు గంటలనుంచి 20వ తేదీ ఉదయం 6 గంటలదాకా ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది.

అన్నాదురైస్థితి తృప్తికరం

వ్యాధి పూర్తిగా నయం కాగలదని వార్త

మద్రాసు, సెప్టెంబరు 17: నిన్న రాత్రి న్యూయార్క్ ఆస్పత్రిలో ఆపరేషన్ జరిగిన ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఆరోగ్య పరిస్థితి చాలా సంతృప్తికరంగా వున్నట్లు, ఇచ్చటకు అందిన సమాచారం వలన తెలుస్తున్నది.

మద్రాసు ముఖ్యమంత్రికి గొంతులో ఆపరేషన్ చేసిన డాక్టర్ తియోడోర్ మిల్లర్ నేడు శ్రీ అన్నాదురై ప్రయివేటు కార్యదర్శి శ్రీ చొక్కలింగంతో టెలిఫోన్‌లో సంభాషిస్తూ శ్రీ అన్నాదురై వ్యాధి పూర్తిగా నయం చేయడానికి వీలున్నదని తెలిపారు.

ప్రమాదకరమైన వాపులు రెండు కలవని వాటిలో మొదటి రకం పూర్తిగా ప్రమాదకరమైనదనీ, రెండవరకం ఎక్కువ ప్రమాదకరం కానిదీ, నయం చేయటానికి వీలు కలిగినదీ అని డా. మిల్లర్ తెలిపినట్లు, టిటోలో శ్రీ అన్నాదురై బాధపడుతున్నది రెండవ రకం వాపు అని కూడా డాక్టర్ తెలిపినట్లు శ్రీ చొక్కలింగం విలేఖరులతో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై యిప్పుడు న్యూయార్క్ మెమోరియల్ ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులో వున్నారు. ఆయన రెండవరోజు, నాడి కొట్టుకోటం సంతృప్తికరంగా వున్నాయి. శ్రీ అన్నాదురై ఆరోగ్య పరిస్థితి గూర్చి సమితి లో భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి మద్రాసులోని శ్రీ అన్నాదురై కార్యదర్శికి ఫోనులో తెలిపారు.

ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రివర్గం నేడు ఆయన ఆరోగ్యం గురించి చర్చించి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.

భారత రష్యాలమధ్య సదవగాహన పెంపు

ఢిల్లీలో చర్చలపై సంయుక్త ప్రకటన: ఈ సారి మాస్కోలో సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:

అనేక ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలపై భారత రష్యాలకు గల అభిప్రాయాలను, దృక్పథంలోను గల సారూప్యాన్ని, సామ్యాన్ని, నేడిక్కడ ముగిసింతొలి సంప్రదింపుల సమావేశానంతరం విడుదల చేయబడిన సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

ఉభయ దేశ ప్రతినిధి బృందాల మధ్య జరిగిన ఈ తొలి సమావేశాలలో విస్తృతంగా అనేక సమస్యలపై సమీక్షించటం జరిగిందని సంయుక్త ప్రకటన విశదం చేసింది.

ఉభయ తారకమైన రెండు దేశాలకు ప్రయోజనం గల అనేకాంశాలపై పరస్పరం అభిప్రాయాలను అందజేసుకోడం జరిగింది. ఈ చర్చలవల్ల రెండు దేశాల మధ్య గల సంబంధాలకు సంబంధించి ఇప్పుడు జరిగిన ఈ సంప్రదింపులు సదవగాహనను మరింత అవకాశం కలుగజేశాయి అని ఈ ప్రకటన వివరించింది.

ఇరు పక్షాలు కూడా ఈసారి జరిగే సంప్రదింపులు మాస్కోలో జరగాలని అంగీకరించాయి. తేదీ రెండు దేశాలకు అంగీకార యోగ్యంగా ఆటుపర్యాత నిర్ణయించబడుతుంది.

సోవియెట్ ప్రతినిధ్యం మాస్కోకు రేపు వెళుతుంది. వెళితుంది.

భారత్ ప్రతినిధ్యానికి విదేశాంగ వ్యవహార్యశాఖ సహాయమంత్రి శ్రీ టి. ఆర్. భగత్ అధ్యక్షత వహించారు. మాస్కో బృందానికి ఈ విదేశాంగమంత్రి శ్రీ విద్యాచరణ్ అధ్యక్షత వహించారు. ఈ సంప్రదింపులు సెప్టెంబర్ 11న ప్రారంభమై రేపు రోజు నాడు 16 వ తేదీన ముగిశాయి. చర్చలు సహృద్భావ వాతావరణంలో నిర్మోహమాటంగా జరిగాయి. భారత విదేశాంగ మంత్రిత్వశాఖ, రష్యా విదేశాంగమంత్రిత్వశాఖ సమాచారాన్ని సదభిప్రాయాలను పరస్పరం మార్చుకున్నాయి.

—:o:—

పత్రికా సంస్థలతో ఉద్యోగుల వివాదం

జీతాలు పెంచకు నివేదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: సమ్మె జరుపుతున్న పత్రికల సిబ్బంది — యజమానులమధ్యల వివాదాన్ని కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. ఎన్. బెనర్జీ అధ్యక్షతనగల జాతీయ ట్రిబ్యునల్ పరిశీలనకు నివేదిస్తూ కేంద్రప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

ఈ ఉత్తర్వు స్టేట్స్‌మన్ (కలకత్తా, న్యూఢిల్లీ), ఇండియన్ ఎక్స్‌ప్రెస్(బొంబాయి న్యూఢిల్లీ), ప్రీప్రెస్ జర్నల్ (బొంబాయి) హిందూస్తాన్ టైమ్స్ (న్యూఢిల్లీ), హిందూస్తాన్ స్టాండర్డ్ (కలకత్తా), ఆనందబజార్ పత్రిక (కలకత్తా)లకు వర్తిస్తుంది.

తీర్పుకుచేరోగా వాస్‌జర్నలిస్టుల వేతన నిర్ధారక సంఘం అవార్డు సమీక్షించి చెల్లించవలసిన వేతనాలకు, సమ్మత వేతనాలకు గల వ్యత్యాసంలో 75 శాతం చెల్లించడానికి యజమానులు అంగీకరించారు.

జాతీయ ట్రిబ్యునల్ అవార్డులో నిర్ణయించిన వేతనాల స్కేళ్లలో సిబ్బంది వేతనాల నిర్ణయానికి కూడా వారు అంగీకరించారు.

సమ్మెవిరమించి పనిని తిరిగి ప్రారంభించాలని సిబ్బందికి, లాకౌట్ ఎత్తివేసి సిబ్బందిని బాధించే చర్యలకు దలుపడవద్దని వార్తాపత్రికల యజమానులకు కేంద్ర కార్మికమంత్రి శ్రీ పోఖీ విజ్ఞప్తి చేశారు.

ఇజ్రేల్, జోర్డాన్ సేనల కాల్పులు

అమ్మాన్, సెప్టెంబరు 17: జోర్డాన్—ఇజ్రేల్ దేశాల మధ్య నేడు జోర్డాన్ నదివద్ద 78 నిమిషాల సేపు కాల్పులు జరిగినవి.

స్థానిక కాలమానం ప్రకారం 1—30 గంటలకు ఇజ్రేల్ కాల్పులు ప్రారంభించిందని, హుస్సేన్ పంటెనకు దర్శనంగా స్థైలు దూరంలో జోర్డానియన్ రంగంలో స్థావరాలపై ఇజ్రేల్ కాల్పులు జరిపిందని, అయితే జోర్డాన్‌వైపు ఎటువంటి నష్టం జరుగలేదని జోర్డాన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

అర్డినెన్సు ఫ్యాక్టరీల ఉద్యోగులు సమ్మె చేయబోరట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: సెప్టెంబరు 19వ సమ్మెచేయబోమని నోటీసులు యిచ్చిన ఎమర్జెన్సీ (మధ్యప్రదేశ్) ఆర్డినెన్స్‌కర్మాగారం ఉద్యోగుల సంఘంవారు తమ నోటీసును ఉపసంహరించారని మన్నట్లు, రక్షణ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ముంబయి (యు. పి.) చాంద్ (మహారాష్ట్ర)లోని అర్డినెన్సు కర్మాగారాల ఉద్యోగులు కూడా సమ్మెనోటీసుని వర్తమానం అందినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ ఎస్. ఎం. జోషి అరెస్టు

బొంబాయి, సెప్టెంబర్ 17 : ఉత్తర బొంబాయిలోని బారికేడ్లవద్ద నిషేధాజ్ఞను ఉల్లంఘించినందుకుగాను కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెకు సంయుక్త కార్యాచరణ సంఘపు అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. జోషిని నేడు సాయంత్రం అక్కడ అరెస్టు చేశారు.

గందరగోళంమధ్య రాజస్థాన్ అసెంబ్లీనిరవధికంగావాయిదా

నరబలి సంఘటనపై కాంగ్రెస్ ప్రతిపక్షాలమధ్య వాగ్వివాదం

జైపూర్, సెప్టెంబర్ 17.

గత నెల 21 వ తేదీన ఉదయపూర్ జిల్లాలో జరిగిన నరబలి సంఘటనపై కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులమధ్య తీవ్ర వాగ్వివాదం జరిగి తీవ్ర గందరగోళం మధ్య రాజస్థాన్ శాసన సభను నేడు సభాపతి శ్రీ ఎన్. ఎస్. ఆచార్య నిరవధికంగా వాయిదా వేశారు.

సభాపతి సభ విడిచి వెళ్లిపోయినప్పుడు ప్రతిపక్ష సభ్యులు "నరబలి జతిసేవారిని నిర్మూలించండి" అని నినాదాలు చేశారు. దీనికి కాంగ్రెస్ సభ్యులు "అసత్య ప్రచారం చేసేవారిని నిర్మూలించండి" అని నినాదాలు చేశారు.

అంతకు ముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మెహర్‌చాట్ లక్ష్మణ్‌సింగ్ సభలో మాట్లాడుతూ ఉదయపూర్ జిల్లాలోని పూదన గ్రామంలో 12 నిండు బలులు నరబలి గావించినట్లు ఆరోపితుడైన కంట్రాక్టర్ హీరాలాల్ నుంచి కాంగ్రెసు జిల్లా కోశాధికారి పట్టుబడినదని ఆరోపించారు.

ఈ సమస్యపై సభలో గంటసేపు జరిగిన చర్చ ఉభయ పక్షాల నుంచి లేకలు, అరుపుల మధ్య సాగినింది. సభాపతి నిరవధికంగా సభాచర్య వాయిదా వేయవలసి వచ్చింది.

పరిశ్రమలమంత్రి హరిదేవ్ జోషి, ప్రధాన విపక్ష గిరిధర్‌లాల్ వ్యాస్, శ్రీ రోషన్‌లాల్ (కాం) ఒక వైపు, శ్రీ రాజేంద్ర అస్థి (సి. కె. డి.), శ్రీ దేవదత్త గాదియా (జన సంఘ), శ్రీ హరిశ్చంద్ర అగర్వాల్ (జన సంఘ) మరొక వైపు స్థిరకరు దగ్గరగా చేరి ఒకరిని మరొకరు దూషించారు.

సభాధ్యక్షుడు శ్రీ మెహర్‌చాట్ వెళ్లిపోవాలని తన సూచనలు తిరస్కరించినందుకుగాను శ్రీ జోషి అసంతృప్తి వెలిబుచ్చింది.

ఇదంతా ప్రధాన విపక్షనేత శ్రీ సతీష్ చంద్ర అగర్వాల్ కేవి నిలబడి ఏమీ మాట్లాడలేదు. కనీ వినబడలేదు.

హోం మంత్రి దామోదర్‌లాల్ వ్యాస్ ఒక సభ్యుడిగా నాయకుడు భైరవ్‌సింగ్ షెఖావత్ ప్రశ్నలు సమాధానమిస్తూ నరబలి గురించి చెప్పినట్లు చెప్పబడే బాలుని పుట్టిన దేవాంశ, సేవ్ వెళ్లిపోయారు.

మంగళరుహాన్యాన మంత్రులరాజీనామా

వెంటనే ఆమోదించవలసిందిగా ముఖ్యమంత్రికి నిజలింగప్ప సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:

ముగ్గురు రాష్ట్రమంత్రులు సమర్పించిన రాజీనామాలను ఎట్టి జాగు లేకుండా ఆమోదించవలసిందిగా హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌కు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ నిజలింగప్ప సలహా యిచ్చారు

ముగ్గురు మంత్రులు శ్రీయుతులు రాస్ సింగ్, రామ్‌ధారి గౌర్, మహావీర్ సింగ్‌లు ఇచ్చిన రాజీనామాలను గురించి తాను కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించగా ఆయన పై విధంగా సలహాలు యిచ్చారని ముఖ్యమంత్రి బన్సీలాల్ చెడిక్కడ చెపారు.

ముగ్గురు రాష్ట్ర మంత్రులు రాజీనామా చేయడానికి శ్రీ నిజలింగప్ప అనుమతించారని, అంతే గాక ఆ రాజీనామాలను జాగు లేకుండా ఆమోదించ నందింగా తనకు సలహా యిచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు.

మొదట హర్యానా మంత్రులునలుగురురాజీనామాలు సమర్పించారని, వారిలో శ్రీ కుర్షీద్ అహ్మద్ అనే మంత్రి తన రాజీనామాను ఉపసంహరించుకున్నారని శ్రీ నిజలింగప్ప పత్రికల వారితో చెప్పారు.

తిరిగా ముగ్గురు మంత్రుల రాజీనామాలను వెంటనే ఆమోదించవలసిందిగా ముఖ్యమంత్రికి తాను సలహా యిచ్చానని, అందుకు ముఖ్యమంత్రి అంగీకరించాలని ఆయనచెప్పారు.

నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకున్న తర్వాత శ్రీ రాందారి గౌర్ అనే మంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ, దుస్తులు దొరికినవి కాని కత్తిదొరకలేదని అన్నప్పుడు పిన్ని, పిన్ని అన్న లేకలు మధ్య జూర్యాత్ అని అరోపణ చేశారు.

బాలుని దొంతో ఒక కాలు దొరకలేదన్న యిదురు వాస్తవమా అని శ్రీ షెఖావత్ ప్రశ్నించగా, అస్థిపంజరం దొరికిందని శ్రీ వ్యాస్ బదులు చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు తన వ్యాఖ్యానాలను ఉపసంహరించుకోవాలని శ్రీ పాటిదేవ్ జోషి గట్టిగా ఒత్తిడి చేస్తుండగా, సభాపతి ఎన్నో హెచ్చరికలు చేసి చివరకు సభను వాయిదా వేశారు.

ముగ్గురు మంత్రులు తమ రాజీనామాలను ఉప సంహరించుకునే ప్రశ్న లేదని చెప్పారు.

బన్సీలాల్ మంత్రి వర్గంలో ఏడుగురు సభ్యులు ఉన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్‌ను గాక, మాజీ ముఖ్యమంత్రి శ్రీ భగత్ దయాల్ శర్మను తాము బలపరుస్తున్నట్లు రాజీనామాలిచ్చిన మంత్రులు కాంగ్రెసు అధ్యక్షునికి తెలిపినట్లు తెలుస్తున్నది.

వీరు నేడు చండీఘర్ నుంచి ఢిల్లీ వచ్చి కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలు జరిపారు.

రాజీనామాలు చేసిన మంత్రులు, కాంగ్రెసు అధ్యక్షునికి సంయుక్తంగా లేఖ పంపడాన్ని ముఖ్యమంత్రి ఖండించారు. శ్రీ భగవద్దయాల్ శర్మ, తనపై ఒత్తిడి తేవడానికి ముగ్గురు మంత్రులను పావులుగా దుర్వినియోగిస్తున్నారని కూడా ఆయన వివరించారు.

శ్రీ దేవీలాల్, పై ముగ్గురు మంత్రులను విడివిడిగా కలుసుకుని రాజీనామాలు ఉపసంహరించుకోవలసిందిగా ఒప్పించడానికి విఫల యత్నం చేశారు.

మొత్తం మీద 'ఆయా రాష్ట్రాలలో తుఫాను' సృష్టించడంలో భగవత్ దయాల్ శర్మ విజయం సాధించారని ఆయన మంత్రి కె. ఎల్. సక్సేనా వ్యాఖ్యానించారు.

—:o:—

రాజధానిలో కేంద్ర సిబ్బంది ప్రదర్శన విరమణ

హైదరాబాద్, సెప్టెంబరు 17 : కేంద్ర సిబ్బంది నేడిక్కడి తమ ఆఫీసులముందు పని గంటలకుముందు, తర్వాత జరుపదలచిన ప్రదర్శన, కేంద్రసిబ్బంది కేంద్ర కార్యాచరణ మండలి ఆదేశం ఫలితంగా నిలిచిపోయింది.

అయితే సెప్టెంబరు 19 న సమ్మెజరపడానికి సన్నాహాలు జరుగుతున్నవని కార్మికసంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

రాష్ట్రంలోని కేంద్రప్రభుత్వ కార్యాలయాలను, కీలకమైన స్థానాలను రక్షించడానికి పోలీసుశాఖ కాపలా సమకూర్చుతలదని ప్రత్యేక ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మాజయరావు చెప్పారు.

ఎంతవరకు అరెస్టులేమీ జరగలేదని ఆయన తెలిపారు.

—:o:—

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం వాయిదా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 17 : 25, 26 తేదీలలో బెంగుళూరులో జరగవలసిన దక్షిణమండల సలహా సంఘం సమావేశం వాయిదావేయడం జరిగింది. దీనికి కారణం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై సమావేశానికి హాజరు కాలేకపోవడమేనని తెలుస్తున్నది.

మీ లాభార్థికి

పది సులభ వరిశకలం చిన్న పుస్తకం. 20 పైసల తపాల బిళ్ళ, దేశసేవ, ఏలూరు (ఆంధ్ర) కు పంపిన మీకో పుస్తకం వచ్చును.

వాయిదాల చెల్లింపుల పద్ధతిన ట్రాన్సిస్టర్ రు. 320 వెలగల ప్రపంచ ప్రఖ్యాతి 'జపాన్ క్వీన్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్' పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రు. 10/—చొరున నెలకరి వాయిదాలపై చెల్లించి పొందండి. నేడే వ్రాయండి.

Japco (A.P.M, 44)
P. O. Box 1382, Delhi-6.



ఫిలిప్సింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ క్రిట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షా వాచా రోడ్, బొంబాయి-1
మద్రాసు/నాగపట్నం/పినాంగ్/సింగపూరు

ఇతిహాస్. స్టేట్ ఆఫ్ మద్రాస్

పై నౌక తేది 18-9-1968 న మద్రాసునుండి యు, తేది 19-9-1968 న నాగపట్నం నుండియు ప్రయాణమై వెళ్ళును. నౌక ఎక్కు ఏర్పాట్లు మద్రాసులో 18-8-68 తేది నాడు క్వేలో చేయబడ్డవి. బంక్ మరియు డెక్ ప్రయాణీకులు టి 9 గంటలనుండియు, సెలూన్ ప్రయాణీకులు టి 10-30 & 11-30 గం॥ల వరకు నౌకలోనికి ఎక్కవచ్చును. ఆదినం టి 12-00 గంటలకు పైనవైద్యపరీక్షకు హాజరుగ ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు అవసరమైన వన్నీ వచ్చిన వారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతి పొందకపోవచ్చును.

పై నౌక తేది 18-9-68 న మా॥ 2 గంటకు మద్రాసునుండి ప్రయాణమై పోవును.

ఏజెంట్లు:
కే.సి.పి. షేక్ మహమ్మద్ రావర్ & కో, 41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 25756 తంతి: 'SHIPINDIA'
(కే Lines)

వండకళాలు, వాగపట్నము
ఫోన్: 272 తంతి: 'SHIPINDIA'

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గోదావరి వాలీ సర్కిల్ నెం. I
పోలవరం ప్రాజెక్టు
ప్రకటన

విషయము:— తెలంగాణ (ముల్కి) అభ్యర్థులనుండి ఈ క్రింది ఉద్యోగములకొరకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. డ్రాట్స్‌మాన్ 3వ గ్రేడు మరియు హెచ్.పి.సర్వీస్.

I. విద్యార్హతలు:— (1) యస్. సి. ఇ. (L.C.E.) లేక యల్. యం. ఇ. (L.M.E.) యందు ఉత్తీర్ణులై యుండవలయును.

లేక

(2) అప్పర్ సర్టిఫికేటు లేక ఎ. ఎమ్. ఐ. ఇ. (A.M.I.E.) పరీక్షలో ఎ.(A) మరియు బి. (B) సెక్షనుల యందు ఉత్తీర్ణులై యుండవలయును. లేక.

(3) డ్రాట్స్‌మాన్ కోర్సు యందు ఉత్తీర్ణులై యుండవలయును.

II. వయోపరిమితి:—తేది 31.7.1968 నాటికి 25 (ఇరువదిదు) సంవత్సరములు మించకూడదు.

III. నిర్ణీత వేతనము:—రూ. 110—4 130—5—150—7½—180. మరియు ఇతర అలవెన్సులకు కూడ అర్హులు.

IV. దరఖాస్తుదారు రూ. 10—00 (పదిరూపాయలు మాత్రము) చలానాద్వారా ట్రెజరీ ఆఫీసులలో ఈక్రింది హెడ్‌కు జమకట్టి, చలానా ఫారమును దరఖాస్తునకు జతపర్చవలయును. సదరు రూపాయలు పది (రూ. 10—00) తిరిగి యివ్వబడవు.

హెడ్ (Head)—XXXV INED Works Non.Commercial, Misc receipts-Fee for appointment as D.M'S/Overseer's, Creditable to P.W.D. Irrigation Dept.

V. ఇంటర్వ్యూనకు స్వంతఖర్చులతో, తరువాత తెలుపబడు తేదీలకు రావలయును. మరియు రెండు రోజులు యిచ్చుటఉండునట్లు రావలసియుండును. లిఖిత రూపమున మరియు వ్రాగ్రూపమున పరీక్షలు తీసుకొన బడును.

VI. పి. డబ్ల్యు. డి. లో మరియు అట్టి యితర ప్రభుత్వ సంస్థలలో అనుభవము కలవారికి ప్రత్యేకత చూపబడును.

దరఖాస్తు, నిర్ణీతఫారములో స్వహస్తముతో వ్రాసి పంపవలయును. మరియు అందులో వయస్సు, విద్యార్హతలు, అనుభవముచూపుచు నిజ ప్రతులతో పంపవలయును. ఈ దరఖాస్తులు తేది 16—10—1968, నాడు సూపరింటెండింగ్ ఇంజనీరు గారికి చేరవలయును.

నిర్ణీత దరఖాస్తు ఫారములు సూపరింటెండింగ్ ఇంజనీరు గారి పర్యవేక్షణలో అసిస్టెంటు నుండి రూ 0.50 పైసలు చెల్లించి తీసుకొనవచ్చును. లేక పోస్టుద్వారా రూ. 0.50 పైసలు MO మనియార్డరు చేయుచు తమ స్వంత చిరునామాగలకవరు పిన తగినన్ని తపాల బిళ్ళలు అతికించి పంపవలయును.

సూపరింటెండింగ్ ఇంజనీయరుగారు, తగు లాభాన్వితులు అయ్యుండుటగాని, సంపర్కతో చేరక పాటుటకుగాని, ఎట్టి బాధ్యత లేకపోవును.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి.,
గోదావరి వాలీ సర్కిల్ నెం. 1,
పోలవరం రోడ్డు స్టేషన్.

ఏజంట్లు కావలెను

ఇంగ్లీషు పెన్సిల్ మరియు గుడ్డలకు పూర్తికాలం మరియు ఏరాను కాలంలో పనిచేయగల కమిషన్ ఏజెంట్లు కావలెను. దరఖాస్తు చేయండి
Impex India(AP)PB1045, Delhi-6

ట్రాన్సిస్టర్

నెలకు 10/— వంతున వాయిదాపద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వర్ల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ పొందండి. నెల రు. 265/— Capital Traders (APM) P.B.1477, Delhi-6

"గాంధీజీ*బుద్ధుడు*జేసుక్రీస్తు
మనకిచ్చు సందేశమొకటేనా?"
ఉచిత ప్రతులకు యిప్పుడే వ్రాయండి
పోస్టు బాక్సు నెం. 1588
సికింద్రాబాదు — 3

మోటారు ఆక్సిలెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్, మద్రాస్
O. P. No. 51/68
నాది: దొరైస్వామి.
ప్రతివాదులు: 1. శివరావు 2. న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ. కోడూరు శివాజీ రావు, ముదియుల్ పేట్టై, గుడివాడ, కృష్ణాజి.
పిటిషనరు రు. 20,000 లకు నీ మీద రెండవ రెస్పాండెంటుమీద పై పిటిషన్ దాఖలుచేసియున్నదనియు, సదరు పిటిషన్ 19—9—68 కి విచారణకై వాయిదావేయబడియున్నదనియు, అదినం మీరు కోర్టుకు హాజరు కానియెడల ఎక్సుపార్టీగా తీర్మానింపబడును.
ఎన్. వీరరాఘవన్, పిటిషనరు వకీలు.

ఆంధ్రా యూనివర్శిటీ వారు.

టెండరు నోటీసు

నెం. A-IV-1/3586/68 తేది 5—9—68

ఆంధ్రా యూనివర్శిటీ ఆవరణలోని జంతుశాస్త్ర భవనము విస్తరించుటకు సీల్డు టెండర్లు ఆంధ్రా యూనివర్శిటీ, రిజిస్ట్రార్, వాల్తేరు వారిచే 10—10—68 తేది సా. 4 గంటలవరకు కోరబడుచున్నవి. షెడ్యూల్సు సెక్షికేషన్ల ఖరీదుకు రు. 10లు చెల్లించి దరఖాస్తు మీద ఫారములు రిజిస్ట్రార్‌నుంచి పొందవచ్చును.

వి. నరసింగరావు.
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్.

దక్షిణ మధ్య రైల్వే

బహిరంగ ప్రకటన

1968 సెప్టెంబర్ 19వ తేది గురువారం నాడు సమ్మె కారణంగా హూప్‌డ్‌లెవల్ క్రాసింగులవద్ద మనిషి పుండకపోవడం సంభవించవచ్చును. కావున ఈ లెవల్ క్రాసింగులు వుపయోగించేవారు, లెవల్ క్రాసింగులవద్ద ఆగి, ఇరువైపుల ఏదేని రైలు వస్తున్నదేమో గమనించి ఆటుతర్వాత వాటిని దాటవలెనని ఈ ప్రకటనద్వారా హెచ్చరిక చేయబడినది. ఆ విధంగా చేయడం భద్రతతో కూడినకార్యం. మరియు ప్రజలు సదరు లెవల్ క్రాసింగులను తమ స్వంత భాధ్యతతో ఉపయోగిస్తున్నట్లు వ్యవహరించవలెను.

చీఫ్ ఇంజనీర్,
Pub 126/68 సికింద్రాబాద్.

ఎస్టేటు ఎబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు, విశాఖపట్నం జిల్లాకోర్టు.

J. O. P. 14 5/60 IA 143/68

M. గంగయ్యమ్మ వగైరా— పిటిషనర్లు

ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బై డిస్ట్రిక్ట్ కలెక్టరు, విశాఖపట్నం— రెస్పాండెంట్లు.

నోటీసు

పిటిషనరు నర్సీపట్నం తాలూకా చోద్యం మొఖాసా తా: పైల్ కాంపెన్‌శేషన్ వగైరా రు. 47,472—62 పై. సొమ్ము తమకు యిప్పించమని పై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నారు. ఆక్షేపణ చేయదలచినవారు 24—9—1968 తేదీన ఉదయం 10 గంటలకు పై కోర్టులో స్వయంగా గాని లేక వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణ తెలియపర్చవచ్చును.

విశాఖపట్నం 8—9—1968 } S. S. సీతారామమూర్తి పిటిషనర్ల అడ్వకేట్.

సి.పి.డబ్ల్యూడి, హైదరాబాద్

హైదరాబాద్, సర్వే ప్లైనింగ్ డైరెక్టరేట్ అండ్ రీజినల్ సర్కిల్ సర్వే ఆఫ్ ఇండియా ప్లైనింగ్ సెంటరు నిర్మాణమునకు (1) అడ్మినిస్ట్రేటివ్ స్టోర్స్ వింగ్ అంచనా మొత్తము రు. 14,42,451 (2) ప్లైనీస్ వింగ్ అంచనా మొత్తము రు. 11,93,419. ఈ పనులకు భారత ప్రెసిడెంటు తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్, సి.పి.డబ్ల్యు.డి, హైదరాబాద్ వారిచే సీల్డుటెండర్ లేటు టెండర్లు 8—10—1968 వరకు కోరబడుచున్నవి. రైల్వేలు, పి.డబ్ల్యు.డి. జాబితాలో నమోదు పొంది 5 లక్షల రూపాయల విలువకల భవనములు పనులు నిర్వహించియున్న కంట్రాక్టర్లు కూడా టెండర్లు పెట్టవచ్చును. బ్యాంకు పనికి టెండరు ఫారం ఖరీదు రు. 15—00. ఇతర వివరములు 18—9—68 ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో చూడవచ్చును.

davp 635 (532)/68

సమ్మె నిర్ణయంలో మార్పు లేదు

కేంద్రఉద్యోగులతాత్కాలిక సంఘంప్రకటన

బాధిస్తే నిబంధనల మేరకు పని ఉద్యమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ఈ నెల 19 వ తేదీన సమ్మె చేయాలన్న తమ నిర్ణయంలో మార్పు ఏమీ లేదని కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘం స్పష్టంచేసింది.

కార్యాచరణ సంఘం ఇప్పుడు గత రాత్రి జరిపిన సమావేశంలో యీ తీర్మానాన్ని ఆమోదించింది. సంప్రదింపులద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని అందరూ అంగీకరించిన పద్ధతులన్నిటినీ తన ఉద్యోగులయిన ప్రభుత్వం విడనాడిందని యీ తీర్మానంలో పేర్కొన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద అయినా, వివాదాలను ట్రిబ్యునల్‌కు నివేదించవచ్చు. ఈ అవకాశాలనుబట్టి ఉద్యోగులు ప్రభుత్వం యివ్వలేదంటే అర్థం ఉద్యోగులకు సమ్మెతప్ప గత్యంతరం లేకుండా చేయడమే అని పేర్కొన్నారు.

గురువారం నాడు సమ్మె చేయాలన్న నిర్ణయం దృష్ట్యా ఉద్యోగులను అరెస్టు చేయడం, సస్పెండ్‌చేయడంలాంటి పనుల ద్వారా ఉద్యోగులను హింసిస్తే, నిబంధనల ప్రకారం పని ఉద్యమాన్ని ప్రారంభించడానికి తమ శాఖలకు కార్యాచరణ సంఘం అధికారం ఇచ్చింది. ఉద్యోగుల కృషికి హెచ్చు మద్దతును పొందడానికి, భవిష్యత్తులో ఉద్యోగుల రక్షణకు ఈ ఉద్యమాన్ని ప్రారంభించాలని సూచించారు.

అర్డినెన్సులను—ముఖ్యంగా రైల్వేకు సంబంధించినవానిని ఆనౌచిత్యమని అభివర్ణించారు.

పరిష్కారానికి తుది ప్రయత్నంగా ప్రధానమంత్రిని కలిసికొన్న అనంతరం సంయుక్త కార్యాచరణ సంఘం కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్ఫాన్స్ తెలిపిన విషయాలను, అర్డినెన్సులను జారీ చేసిన తర్వాత ఏర్పడిన పరిస్థితిని పరిశీలించిన తర్వాత, 19వ తేదీనాటి సమ్మెను మరింత జయప్రదంగా నిర్వహించవలసిన అవసరం ఉన్నదని భావించినట్లు కార్యాచరణ సంఘం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఈ సమ్మెలో వీలైనంత మంది ఉద్యోగులు చేరే కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఉద్యోగులలో (80 శాతం మేరకు) తంతి, తపాలాశాఖ, రైల్వే, రక్షణశాఖ పౌర ఉద్యోగులు మొదలైనవారికి పారిశ్రామిక వివాదాల చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం వివాదాలను ట్రిబ్యునల్‌కు పంపితే, కాని ప్రభుత్వం యీ అవకాశాన్ని కూడా యివ్వలేదంటే అర్థం ఉద్యోగులకు సమ్మెతప్ప గత్యంతరం లేకుండా చేయడమే. దీనికి తోడు ప్రభుత్వ అభిప్రాయానికి వీలైనంత వరకు స్థానం ఇవ్వడానికి కార్యాచరణ సంఘం కృషి చేసింది. ఈ సంఘ కార్యదర్శి ప్రధానికి సవ్యసాన్నాలు యిచ్చారు అని తీర్మానంలో పేర్కొన్నారు.

అర్డినెన్సులే చాలా తీవ్రమైనవనీ, లాంఛనప్రాయమైన సమ్మెను అణచి వేయడానికి తీవ్రమైన చర్యలు తీసికొనడానికి ప్రభుత్వం వెనుకాడదని యీ అర్డినెన్సులు రుజువుచేస్తున్నాయనీ పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే ఉద్యోగులకు సంబంధించిన అర్డినెన్సు అనౌచిత్యమనీ, ఆత్మ గౌరవం ఉన్నవారు ఎవరూ దానిని సహించరనీ అన్నారు.

న్యాయశాస్త్ర సలహా సంఘాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కార్యాచరణ సంఘం ప్రకటించింది.

సమ్మెకు పౌర విమానశాఖ కమ్యూనికేటర్ల సైముఖ్యం

చర్చలకు సిద్ధమేననిదేశీయాంగమంత్రి శ్రీ చవాన్ యిచ్చిన హామీ దృష్ట్యా సమ్మెలో పాల్గొనరాదని పౌరవిమానయాన కమ్యూనికేటర్ల గిల్డ్ నిశ్చయించింది.

సమ్మె చేయాలని కేంద్ర గుమాస్తాల సంఘం నిర్ణయం

19 వ తేదీన సమ్మె చేయాలన్న తమ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వ గుమస్తాల సంఘం నిస్పృహనరుదుగా టించింది.

ఈ సమావేశంలో మాట్లాడిన సంఘ నాయకులు అర్డినెన్సును ఖండించారు.

ఇక్కడి ఉత్తర రైల్వే ఉద్యోగుల సంఘం వారు ఏర్పాటు చేసిన రైల్వే ఉద్యోగుల సభ కూడా అర్డినెన్సును ఖండించింది.

సమ్మెకు ఢిల్లీ కార్మిక నాయకుల మద్దతు

ఢిల్లీలోనికార్మిక సంఘాల నాయకులు సంయుక్తంగా ప్రకటన చేస్తూ కేంద్ర ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలియజేశారు. ప్రభుత్వం అర్డినెన్సును జారీ చేయడం అధికారాన్ని దుర్వినియోగపరచడమే అన్నారు.

దీనిపై ఢిల్లీ భారతీయ మజ్దూర్‌సంఘ కార్యదర్శి శ్రీ పదక్, ఢిల్లీ స్టేట్‌బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ పర్వానా, రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. బి. గుప్తా, ఢిల్లీ రాష్ట్ర మితవాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గమాఖి ఢిల్లీ వార్తాపత్రికోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ సంతోష్‌కుమార్ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ భట్టాచార్య సంతకాలు చేశారు.

రాష్ట్రపతికి జెనర్జీ విజ్ఞప్తి

అఖిలభారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎస్. ఎం. జెనర్జీ నిన్న కాన్పూర్‌లో ఒక ప్రకటనచేస్తూ, రాజ్యాంగం యిచ్చిన ప్రాథమిక హక్కులను అరాంటి అర్డినెన్సుద్వారా లోపిచేసి, దేశాన్ని నియంతృత్వానికి తీసుకు

(మిగతా 4 వ పేజీలో)

'మణిపూర్‌కు రాష్ట్ర హోదా'

కేంద్రానికి యువజన కాంగ్రెస్ శ్రీముఖం

ఇంఫాల్, సెప్టెంబరు 17: మణిపూర్‌కు రాష్ట్ర హోదా యివ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ఒక తుది హెచ్చరిక చేయాలని మణిపూర్ యువజన కాంగ్రెసు నిర్ణయించింది. నవ్వే పార్లమెంటు సమావేశం లూ మేరకు ఒక బిల్లు ప్రవేశపెట్టాలని యువజన కాంగ్రెస్ ఒక తీర్మానం ద్వారా కోరింది.

ప్రభుత్వం యిట్టి బిల్లును ప్రవేశపెట్టకపోయినట్లయితేమాయ ఆందోళన ప్రారంభించగలమని కూడా యువజన కాంగ్రెసు హెచ్చరించింది.

నవ్వే సార్వత్రిక ఎన్నికలలోగా సమస్త మణిపూర్‌కు రాష్ట్రప్రతిపత్తి యివ్వనట్లయితే మణిపూర్ ఎం. పీ. ఐంతా, బ్యాబెల్ మంత్రుల సహా రాజీనామా చేయగలరని ఒక కాంగ్రెసు ప్రతినిధి బెదరించారు.

—:o:—

సాలజార్‌కు విషమస్థితి

పోర్చుగల్ ప్రధాని

లిస్బన్, సెప్టెంబర్ 17— పోర్చుగల్ ప్రధాని డాక్టర్ అంటోనియో సాలజార్ ఆరోగ్యం నేడు విషమ స్థితిలో పడింది.

మెదడులో ఏర్పడిన రక్తపుగడ్డను తొలగించే శస్త్ర చికిత్స జరిగిన తర్వాత సాలజార్ స్పృహ లేనుస్థితిలో కోలుకుంటున్నారు. కాని నిన్న అకస్మాత్తుగా ఆయన శరీరంలో ఎడమ పార్శ్వం యావత్తు పక్షవాతానికి గురి అయింది. ఇంజక్షన్ల ద్వారా రక్త ప్రసరణ జరగడానికి వైద్యులు ప్రయత్నిస్తున్నారు. రెండవసారి శస్త్ర చికిత్స అవసరంలేదని వైద్యులు తెలిపారు.

ఇస్లామాబాద్‌లో భారత్, పాక్ ప్రతినిధి వర్గాల చర్చలు

కచ్ తీర్పు అమలుపై పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17— కచ్ తీర్పు అమలు విషయమై భారత్ పాకిస్తాన్ మధ్య నిన్న ఇస్లామాబాద్‌లో చర్చలు ప్రారంభమైనవని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

ఇంతవరకు ఈ తీర్పు అమలులో జరిగిన ప్రగతిపట్ల ఉభయపక్షాలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశం రేపు లేక ఎల్లుండిదాకా కొనసాగవచ్చునని పాకిస్తాన్ ప్రతినిధి అల్లా ఉద్దిన్ పేర్కొన్నారు. సింధు — కచ్ సరిహద్దు గుర్తింపు విషయంలో ఈ తీర్పు అమలు ప్రథమదశకింద పనిని గురించి ఉభయ పక్షాల ప్రతినిధులు సమీక్షిస్తారు.

నవ్వే నెలలో ప్రారంభమయే రెండవ దశకు ఏర్పాట్లను గురించి ఉభయ పక్షాలు చర్చిస్తాయి.

ఈ చర్చలలో పాల్గొంటున్న ఎనిమిది మంది సభ్యులు కల భారత ప్రతినిధివర్గానికి పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్‌గా వున్న శ్రీ ఎస్. సేన్ నాయకత్వం వహిస్తున్నారని, నాయకుడైన డాక్టర్ కె. కృష్ణారావు (భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి) అన్యక్షులుగా వున్నారని పాకిస్తాన్ రేడియో వారు తెలిపింది.

ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య సమావేశం జరగడం ఇది రెండవసారి. మొదటి సమావేశం న్యూఢిల్లీలో జరిగింది.

—:o:—

కుటుంబ నియంత్రణ

1967-68లో రాష్ట్రంలో లక్ష్యం మించి స్టెరిలైజేషనులు

బెంగుళూరు, సెప్టెంబరు 17: ఆంధ్రప్రదేశ్‌లో 1967-68లో 1.67 లక్షలు స్టెరిలైజేషన్‌లు జరగడంతో నిర్దేశించిన లక్ష్యాన్ని (1.64 లక్షలు) అధిగమించినదని భారత ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది.

తూర్పు గోదావరి, గుంటూరు, పశ్చిమ గోదావరి, యీ జిల్లాలు హెచ్చు జనసాంద్రత కారణాన కుటుంబ నియంత్రణ ప్రచారానికి ముఖ్యమైన కార్యక్రమం జిల్లాలుగా ఎన్నిక చేయబడినవి.

ఆదాయం దాచిపెట్టిన వారిపై కేసులు

ఆంధ్రపత్రికల్లో ఆదాయపు పన్ను కమిషనర్ వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 17: ఆదాయాన్ని దాచిపెట్టినందుకు, ఉద్యోగులనుండి పన్నులను వసూలు చేయడంకు ఆదాయపు పన్నుశాఖ కొన్ని సంస్థలపైనూ, కొందరు వ్యక్తులపైనూ వ్యయపత్రాలలో కేసులు పెట్టినట్లు ఆంధ్రపత్రికల్లో ఆదాయపుపన్ను కమిషనర్ శ్రీ హెచ్. ఎ. షరీఫు విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

కొందు ఫలహారశాలల యజమానులు పైనగానీ, ఒక షేర్‌డీలర్ పైనగానీ ఆదాయం దాచిపెట్టినందుకు కేసులు బనాయించారు. ఆదాయం దాచిపెట్టినందుకే మరొక డాక్టరుపై కేసుపెట్టే విషయం పరిశీలనలో వున్నది.

ఫలహారశాలల యజమానులు, షేర్‌డీలరు సుమారు 3 లక్షల రూపాయల మొత్తాల నిమిత్తంతో నేరస్తులుగా వున్నట్లు ఆయన చెప్పారు.

కేవలం ఉద్యోగులనుండి పన్నులు వసూలు చేయడంకు సంస్థలపై నాలుగు కేసులు పెట్టినట్లుగూడా కమిషనర్ తెలిపారు.

ఆదాయాన్ని దాచిపెట్టినందుకు జరిమానా గాకుండా ఆదాయపు పన్ను చట్ట ప్రకారం 2 సంవత్సరాల వరకు కటినశిక్ష విధింపవచ్చును. భారత శిక్షాస్మృతి ప్రకారం 7 సంవత్సరాల కటినశిక్ష విధింపవచ్చును.

ఉద్యోగులనుండి పన్ను వసూలు చేయనందుకు జరిమానా గాకుండా 6 నెలలవరకు కటినశిక్ష విధించవలసినదని పిలుగలదు.

ఆదాయపుపన్ను చట్టాన్ని అతిక్రమించే వారిపట్ల కటినచర్యలు తీసుకొనే అధికారం కేంద్రప్రభుత్వం కమిషనర్‌కు యిచ్చినట్లు శ్రీ షరీఫు తెలిపారు.

ఆదాయపుపన్ను తేడాలను విచారించవలసిన ప్రత్యేకంగా ఒక సబ్‌కమిషనర్‌ను నియమించ వలసిందిగా తాను రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నట్లుగూడా కమిషనర్ తెలియజేశారు.

—:o:—

తీపికల్లు: పొట్టల పెలాపికి వెడుతున్న వ్యక్తి హత్య

కర్నూలులో దుర్ఘటన

హైదరాబాద్, సెప్టెంబరు 17: తీపి కల్లు దుకాణాల వేలంలో పాల్గొనటానికై కర్నూలు పట్టణానికి వెడుతున్న ఒక గ్రామస్థుడిని తిలంగ, ఆంధ్రపథం గ్రామాల మధ్య ఎవరో ప్రాణంపోయ్యేంతవరకు కొట్టి అతడి వద్దనున్న రెండు పుంగరాలు, 2600 రూపాయలను అపహరించినట్లు నేడిచ్చటకు అందినవార్త అవలన తెలుస్తున్నది.

గ్రామస్థుడిని చంపి అతడి మృతదేహాన్ని పదిలో పారవేసి దుండగులు వెళ్ళిపోయ్యారు.

లఘుపరిశ్రమల నుండి

బకాయిల వసూలు నిలిపివేత

మాంద్యంపై దృష్ట్యా సంవత్సరంపాటు అమలు జరపాలని లోకనాథన్ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

లఘు పారిశ్రామికవేత్తలు ఆర్థిక సంస్థలకు, జాతీయ పరిశ్రమల మండలికి చెల్లించవలసిన బకాయిలు ఒక సంవత్సరంపాటు వసూలు చేయకుండా నిలిపివేయాలని లఘుపరిశ్రమలలో మాంద్యంపై పరిశీలనకు నియమింపబడిన లోకనాథన్ సంఘం సూచించింది.

1967 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం నియమించిన లోకనాథన్ సంఘం తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

మాంద్యం వలన దెబ్బ తిన్న లఘు పరిశ్రమలకు సాంకేతిక, మార్కెటింగ్ సౌకర్యాలు కలుగ జేయాలని యీ సంఘం సూచించింది.

ఈ సంఘానికి ప్రముఖ ఆర్థిక వేత్త డా. లోకనాథన్ అధ్యక్షుడు. మహారాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ రాజారామ్ అనంత పాటిల్, జాతీయ లఘు పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. సుందరం భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు ప్రతినిధి, యితర అధికారులు అనధికారులు సభ్యులుగా వున్నారు.

రిజర్వుబ్యాంకు ఋణ విధానంలో యిటీవల కనబడిన సడలింపు గురించి, ఋణ హామీ పథకం గురించి లోకనాథన్ సంఘం తమ నివేదికలో ప్రస్తావించారు.

లఘు పరిశ్రమలలో పుట్టుక అయిన వస్తువుల ధరలు పడిపోయిన దృష్ట్యా వాణిజ్య బ్యాంకులు అడగవు హామీలను కోరరాదని కూడా లోకనాథన్ సంఘం పేర్కొన్నారు. ఋణ హామీ పథకాన్ని సడలించాలని కూడా యీ సంఘం సిఫార్సు చేసింది.

మాంద్యంలో బాధ పడుతున్న పరిశ్రమలకు ఋణాలు యిచ్చేటప్పుడు హామీలపై యిచ్చే ఋణం పరిమితిని అవసరమైతే పెంచాలని కూడా యీసంఘం సిఫార్సు చేసింది.

—:o:—

ఎన్.టి.ఆర్.ఎస్టేటు విషయంపై రిట్

హైకోర్టు కొట్టివేత

హైదరాబాద్, సెప్టెంబరు 17: హైదరాబాద్‌లోని ఎన్. టి. రామారావు ఎస్టేటును 1960 ఆంధ్రప్రదేశ్ భవనాలు (అద్దెలు, ఖాళీ) చట్టం నుండి మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లదంటూ దాఖలుచేయబడిన రిట్ దరఖాస్తును హైకోర్టు నేడు కొట్టి వేసింది.

రిట్ దరఖాస్తుపై ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ కె. రామచంద్రరావుగల బెంచి వారు తీర్పు యిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుకు తగినంత ఆధారం వున్నదని పేర్కొన్నారు.

రెండు సినిమాలు నిర్మించటానికి శ్రీ ఎన్. టి. రామారావు కొనుగోలుచేసిన స్థలంపుట్ట హౌజింగ్ (బడర్) యీ రిట్ దరఖాస్తు దాఖలు చేశారు. శ్రీ ఎన్. టి. రామారావు ఆ స్థలాన్ని కొనుగోలు చేసినప్పటికీ ఖాళీ చేయటానికి వారు నిరాకరించారు. చట్టప్రకారం వారిని ఖాళీచేయించటానికి వీలులేదుకాబట్టి చట్టం మినహాయింపుకై ప్రభుత్వం మంజూరు దరఖాస్తు పెట్టగా ప్రభుత్వం మంజూరు చేసింది. (యు.ఎన్.ఐ.)

దక్షిణాఫ్రికాతో కీన్యా ఆర్థిక సంబంధాల రద్దు

నైరోబి, సెప్టెంబర్ 17: దక్షిణాఫ్రికాలో అన్ని ఆర్థిక సంబంధాలను కెన్యా నిలిపి వేసినదని ఎఫిందింది.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు సరఫరాయకుండా నివారించే ప్రయత్నాలకు ప్రపంచపు శత్రువులపై నిషేధం విధించాలని.

పై రెండు దక్షిణాఫ్రికా దేశాలలోని స్వజాతి ప్రభుత్వాలను రద్దు చేసేందుకు ఈ నిషేధం విధించవలసి ఉంది.

కార్మికుల కొట్లాటలో ఒకరి మృతి

ఏలూరులో దుర్ఘటన

హైదరాబాద్, సెప్టెంబరు 17: ఏలూరులో నిన్న రెండు వర్గాల కార్మికుల మధ్య సంభవించిన కొట్లాటలో ఒక కార్మికుడు దెబ్బతిని చనిపోయ్యాడనీ, మరో అయిదుగురు గాయపడ్డారనీ నేడిచ్చట అందిన వార్త అవలన తెలుస్తున్నది.

రెండు వర్గాల మధ్య జరిగిన తీవ్ర వాగ్వివాదం కొట్లాటకు దారి తీసింది.

సమ్మెలో పాల్గొనరాదని లాలాగూడా వర్క్‌షాప్ ఉద్యోగుల నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 17: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌కు చెందిన లాలాగూడా వర్క్‌షాప్ విభాగం ఉద్యోగులు సెప్టెంబర్ 19న జరిగే సమ్మెలో పాల్గొనరాదని నిర్ణయించారు.

జలంధర్, సెప్టెంబరు 17: గురువారం కేంద్రప్రభుత్వోద్యోగులు జరుప దలచిన సమ్మె నిషయమై వుద్యోగుల నాయకుల కార్యకలాపాలు నిరోధించటానికై పోలీసులు ఏడుగురు స్థానిక తంతితపాలాశాఖ వుద్యోగులను అదుపులోకి తీసుకున్నారు.

గనుల చట్టం — 1952

మైన్ సూపర్వైజర్స్ కాంపిటెన్సీ పరీక్ష

(ఎటువంటి అంకెలు లేకుండా)

(మెటాలిఫెరస్ మైన్స్ రెగ్యులేషన్స్ 1961 ననుసరించి)

ఎటువంటి అంకెలులేని పద్ధతిన మైన్ సూపర్వైజర్ సర్టిఫికేట్ కాంపిటెన్సీ పరీక్ష నొకదానిని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్, ధన్‌బాద్‌వద్ద (లేక అభ్యర్థులు కిచ్చు అనుమతి పత్రములో తెలియజేయు కేంద్రములలో) 1968 డిసెంబరు 24 వ తేదీన నిర్వహించబడును. రుసుము రూ. 20—00 మాత్రము. అభ

4వ ప్రణాళికలో మత్స్య పరిశ్రమకు 2½ కోట్లు

నాగాయిలంకలో మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

బందరు, సెప్టెంబరు 17 : మత్స్య పరిశ్రమకుల అభివృద్ధికి మొదటి పంచవర్ష ప్రణాళికలో 14 లక్షలు, రెండవ ప్రణాళికలో రు. 40 లక్షలు, 3 వ ప్రణాళికలో రు. 130 లక్షలు ఖర్చులయింది. 4 వ ప్రణాళికలో ఆంధ్రా మూడింపిన పథకాలకు రూ. 10 కోట్లు ఖర్చుచేయవలసివున్నా, రెండున్నరకోట్లు మాత్రమే ప్రణాళికలో చేర్చటం జరిగింది. ఈ కార్యక్రమం ఎట్టేనేమి ప్రారంభించబోతున్నాం అని ఆంధ్రప్రదేశ్ మత్స్య, మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణనాగాయిలంక సభలో చెప్పారు.

కృష్ణాపొగను మత్స్యపారిశ్రామిక కో—ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ, దివిసీమ మత్స్యపారిశ్రామికసంఘం సంయుక్త ఆధ్వర్యాన నాగాయిలంకలో జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మందలి వెంకటకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

మంత్రి తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు : కృష్ణాతీరానికి సంబంధించిన సమస్యలు, యింతవరకు జరిగిన కార్యక్రమాలు, ముఖ్యంగా ఈ ప్రాంతం మత్స్యపారిశ్రామిక సమస్యలు ఏమిటో తెలుసుకున్నాను. బృహత్తర ప్రణాళిక అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈలోగా సహకార పరిశోలద్వారా మీకు సహాయం చేయటం జరుగుతున్నది.

మీరు మీ సమస్యలతో మంచుకు రాజధానిపోవటంవల్లనే బహుశా యింతకాలంవరకు జరిగినదని భావిస్తున్నాను.

కాకినాడలో పడవల నిర్మాణ కేంద్రం స్థాపించబడింది. అక్కడ శిక్షణకూడా యిస్తున్నాం. శిక్షకులకు మాసానికి రు. 60 లు స్టైపెండు ఏర్పాటు చేశాం. మీరు మీ పిల్లలను ఆ కేంద్రంలో శిక్షణకు పంపవచ్చు.

పడవల నిర్మాణం గురించి ప్రభుత్వం యోచిస్తున్నది.

బృహత్తర ప్రణాళిక అమలు చేస్తే మీ బాధలు తొలగిపోతాయి.

మీ జిల్లాకు కూడా పచ్చిచేపల నిలవ చేసేందుకు రెండు అయిస్ ప్లాంట్లు మంజూరు అయినట్లు విన్నాను. ఈ ప్రాంతంలో సర్వే జరిపేందుకు ఉత్తర్వులు కూడా పంపాను.

ఉప్పు అవకాశాలు కొద్దే అయినా ప్రభుత్వం చేయగలిగినది చేస్తున్నది. శ్రీకాకుళం నుండి కోనసీమవరకు అభివృద్ధి పథకాలు (మత్స్యపారిశ్రామికులకు) అమలు చేశాం. త్వరలోనే మీ ప్రాంతంలో కూడా అమలు జరుగుతాయి.

జాతీయమాములోళ్లు కాయకూరలు పండించేందుకు పంచాయతీలు శక్తితినుకోవాలి. సూర్యోదయం నిర్మాణానికిబబ్బలేకుంటే మంజూరు తీసుకొస్తాను—యిది 5 ఏండ్లలో తీర్చుకోవచ్చు.

పశువులపెంచే పరిశ్రమకూడా మీకు ఆదాయాన్ని పెంచుతుంది. 3 దేశాల చేపలతో కలిసి సంపర్కంలో కొత్తచేపలు అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తున్నది.

ప్రజలమధ్యలో ఈ సంస్థల అభివృద్ధికి కృషిచేస్తూ అకాలమరణానికి గురికాబడ్డ శ్రీనయుకం రాఘవయ్యకు జోహార్లు అర్పిస్తూ తీర్మానించారు.

సభాధ్యక్షతవహించిన శ్రీ మందలి వెంకట కృష్ణారావు ప్రసంగంలో యిలా చెప్పారు:

ఈ మత్స్యపారిశ్రామికులకు ఆంధ్రలో చేస్తున్న ఖర్చు జుబాస్వల్పం. తూలాంటి విషయంలో కేరళకు అధిక ప్రాధాన్యత యిస్తున్నారు.

ఆంధ్రలో చక్కని అవకాశాలున్నా, అభివృద్ధికి (పెరికి) చేస్తున్న ఖర్చు చాలా తక్కువ. ఏర్పాటుకోట్ల రూపాయలు ఎందుచేత ఈ ప్రాంతం నుండి రాష్ట్రం, రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నది.

స్థానిక అమ్మకం తక్కువ. అందుచేత ఈ రంగంలో దళారీలు ప్రవేశించి అక్రమలాభాలు గడిస్తున్నారు. స్వయంగా చేపలు వేటాడేవారికి తగిన ప్రతిఫలం లభించటంలేదు. అందుచేత మార్కెటింగు సొసైటీకు కొన్ని సదుపాయాలు ఉంటే రు. 50 వేల రూపాయలు గ్రాంటుగా యిస్తే ఈ వ్యాపారం సొసైటీద్వారాయించవచ్చునన్నారు.

దివిసీమకు సంబంధించిన మాస్టరు ప్లాను రు. 46 లక్షలకు రూపొందించబడినా, దీనిని ప్రభుత్వం రు. 36 లక్షలకు తగ్గించింది. అయినా రోస్టినాన్సు కమిటీ యింకా ఈ విషయం పరిశీలనలో వుంది.

ఈ ప్రాంతానికి యిచ్చిన 6 పడవల్లో మూడు మాత్రమే పనిచేస్తున్నాయి. పరమ్మతులు లేక మూడు మూలపడ్డాయి.

స్థానికులమూలు సక్రమంగా పరిశీలిస్తే మామూలుబోట్లు (పడవలు) ఈసా పిశ్రామికులకు లాభదాయకమని, యాంత్రిక పడవల్ల ఏలా నష్టం వచ్చేదీ వివరించారు.

3 లక్షల ఖర్చుతో మామూలు పడవల నిర్మాణం గురించిన పథకం ఈ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు మంత్రిగారు సహాయపడాలన్నారు.

గోదావరికి యిస్తున్న ప్రాధాన్యత, కృష్ణా ముఖద్వారానికి లభించటం జరగటంలేదు. దీనికి ఈ జిల్లాపౌరులు, ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చూపుతున్నా రనుకుంటాను.

బృహత్తర ప్రణాళిక అమలు జరిపిస్తే ఈ ప్రాంతం సమస్యలు చాలవరకు తీరిపోతాయని, వాటిని వివరించారు.

ప్రేయుతులు పెదరింగు లక్ష్మణరావు (ఎం. ఎల్. ఏ), కనుమూరి సోమేశ్వరరావు (ఎం.ఎల్ ఏ), అన్నపురెడ్డి సత్యనారాయణ (అవనిగడ్డ సమితి అధ్యక్షులు), తమ ప్రసంగాలలో ఐక్యతతో అంతా ఏకనాయకత్వంక్రింద పుండి ప్రభుత్వ పథకాల ఫలితాలనుభవించి అభివృద్ధిలోకి రావాల్సిందిగా పిలుపునిచ్చారు.

శ్రీ కొక్కిలిగడ్డ జగన్నాథం వందన సమర్పణ చేశారు.

—:o:—

రాజ్యసభకు బాలకృష్ణ కౌల్ ఎన్నిక

జైపూర్, సెప్టెంబర్ 17 : రాష్ట్ర శాసనసభనుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలో రాజస్థాన్ మాజీ ఆర్థికమంత్రి శ్రీ బాలకృష్ణ కౌల్ (కాం) ఎన్నికైనారు.

మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృషి

నరసాపురంలో మంత్రి సత్యనారాయణరావు వివరణ

నరసాపురం, సెప్టెంబరు 17 : "మత్స్య పరిశ్రమను మాతుమస్థాయిలో అభివృద్ధి చేయుటకుగాను పార్గవ పంచవర్ష ప్రణాళికలో 250 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని తాలూకా మత్స్యపారిశ్రామిక సహకారసంఘాలలో మత్స్య నిషేధ మద్యనిషేధశాఖామంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు తెలియజేశారు.

దేవాదాయ ధర్మాదాయశాఖామంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు కూడా సహకారసభలో పాల్గొన్నారు.

శాసనసభ్యుడు శ్రీ పి. లక్ష్మణరావు సభకు అధ్యక్షతవహించారు.

ఫిషర్‌మన్ కో—ఆపరేటివ్ సొసైటీలు స్థాపించబడి నాన్‌పిషర్‌మన్ ఆధ్వర్యములో నిర్వహింపబడుతున్న కారణంగా మత్స్యపారిశ్రామికులకు లాభకలిగిన సమయాలు సక్రమంగా కలుగుట లేదని అందువలన మత్స్యపారిశ్రామిక సంఘం అజమాయిషీమీద పారిశ్రామికులకు కావలసిన సదుపాయములు కలుగజేయవలసిందని తాలూకా మత్స్యపారిశ్రామికసంఘ కన్వీనరు శ్రీ బొమ్మిడి నారాయణమూర్తి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

మత్స్యపారిశ్రామిక కార్మికులను పెద్యూలు క్రైబ్యునల్‌లోచేర్చి వారి సంతతికి మత్స్యశాఖలో ఉద్యోగములు కల్పించవలసిందని మంత్రిని కోరారు.

ప్రేయుతులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కొప్పాడ సాంబమూర్తి, కొల్లాటి అప్పారావులు మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

తాలూకా మత్స్యపారిశ్రామికులోళ్లు ఐకమత్యత లేని కారణంగా వారి సమస్యలు పరిష్కారం అవలేకపోతున్నాయని, కార్మికులను సంఘటిత పరిచే నాయకత్వం తాలూకాలో లోపించినదని శ్రీ రామలింగరాజు అన్నారు.

అవసరమైన సమస్యల పరిష్కారంచేయాలికి పరిష్కారం నాయకుణ్ణి ఏర్పాటు చేసికొని జరిగిపోయిన పొరబాట్లు, కష్టనష్టాలుమరల రాకుండా చేసికోవలసిందని కోరారు.

శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ రావు మాట్లాడుతూ యిలా అన్నారు :

"ఈ కోస్తాప్రాంతాలకు రావటం యిదే మొదటిసారి. మత్స్యపారిశ్రామికులు కొన్ని ప్రదేశాలోళ్లు చాలాకష్టాలుపడుతూండటంచూచి చాలా బాధపడుతూ వుంది. కొన్నిగ్రామాల్లో రవాణారోడుసదుపాయాలుగాని, వసతిసదుపాయాలుగాని పారిశ్రామికులుగాని లేని మాట వాస్తవమే. యీ పథకం అమలు చేయుటకు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేవు. ప్రభుత్వం మత్స్య పారిశ్రామికులకు 100కి రు16లు వంతున సబ్సిడీ యిస్తూనే వున్నది.

ప్రభుత్వం యిస్తున్న సొమ్ము చేపలు స్వయంగా పట్టేవారికి మాత్రమే మీరు యివ్వవలసి వుంది.

మరపడవలు కూడా మనదేశంలో తయారవుతున్నాయి. వాటిని కూడా ప్రభుత్వం 50 వేలు కిమ్మతుగల పడవడవను 5 వేలు ధరవతు మాత్రం తీసుకొని పారిశ్రామికులకు యివ్వవలెనని అనుకుంటున్నాము. కొత్తరకముల చేపలు పట్టేవిధానం, పెంచేవిధానం, ప్రభుత్వం చేబట్టి పారిశ్రామికులను ప్రోత్సహించగలదని మంత్రి అన్నారు.

నివేశన స్థలాలు గురించి మంత్రి మాట్లాడుతూ యిలా అన్నారు.

"మీ గ్రామాలలో అటవీ శాఖకు సంబంధించిన భూములు" ప్రభుత్వం మీకు ఉచితంగా మంజూరు చేస్తుంది. అందులోగల సర్వే మొదలగునవాటిపై పన్నే ఆదాయం సందాయతీకు చెందుతుంది. ఆ సొమ్ముపల్ల గ్రామాభివృద్ధిఅవగలదని తెలియ జేశారు.

శ్రీ మోకానరసింహమూర్తి వందన సమర్పణ జేశారు.

దేశంలో ప్రజలకు ధరలు పెరుగుదల

జూలైనుంచి ఆగస్టుకు ఒక్క నెలలోనే 5 శాతం పెచ్చు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : పోయిన సంవత్సరం నుంచి కొంత స్థిరంగా వుండటమో లేక తగ్గుముఖం పట్టడమో చేసిన ధరలు దేశంలో తిరిగి తేజీగా వుండటానికి ప్రారంభించాయి.

పోయిన వారంనుంచి ఖరీదుగుతున్నాయని విదితమవుతున్నది. తాజా టోకు ధరల సూచి ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

ఇందుకు కొంతవరకు ఖరీఫ్ పంట పనికి కంజ చేయటమూ వరదలు, దుర్భిక్షం ఎక్కువ కావటం కారణాలు అని చెప్పవచ్చును. ఒక్క అపర ధాన్యాల ధరలే గాకుండా, ముడి పదార్థాలు, పారిశ్రామిక వస్తువులు, స్వదేశీయ సంబంధమైన ఉత్పత్తుల ధరలు కూడా పెరిగాయి.

పోయినేడాది అక్టోబర్ 221 వుండే ధరల సూచి మార్చి 68కి 199.5 కి దిగజారింది కాని జులై నాటికి మళ్లీ 205.6 కి పెరిగింది. కాని పోయిన వారంలో ఒక్కసారిగా 215.5 కి గెంతువేసింది. ఒక్క నెలలో 5 శాతం పెరిగిందన్న మాట. అయితే హోయినేడాది ఆగస్టు సూచి 219.6 కన్నా యిది తక్కువ.

శ్రీకాకుళంలో మహిళా కళాశాల స్థలనిర్ణయానికి విశ్వవిద్యాలయ పరిశీలకబృందం రాక

శ్రీకాకుళం, సెప్టెంబరు 17: శ్రీకాకుళంలో మహిళా కళాశాలను నెలకొల్పడానికి అదనైన భవనాలను పరిశీలించడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల బృందంవారు శుక్రవారం వచ్చారు.

శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు, సర్వేశ్వరరావు, రామచంద్రరావు, నిత్యనాథంలు యీ బృందంలో ఉన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి అధ్యక్షత వహించారు.

బాలికల ఉన్నత పాఠశాలలో మొదటి అంతస్థులో మహిళా కళాశాలను నెలకొల్పవచ్చునని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. ఎస్.లక్ష్మణరావు నివేదికను సమర్పించారు. మహిళా కళాశాల మంజూరు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ శాసన సభ్యుడు శ్రీ టి. సత్యనారాయణ, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రహూఫ్‌లు ప్రసంగించారు.

వర్సిటీ గిల్డ్ కార్యదర్శి శ్రీ బి. ఎస్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

విశాఖ జిల్లాలో ఐ. జి. నాయుడు పర్యటన

విశాఖపట్నం, సెప్టెంబరు 17 : విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ శివరాం, జాయింటు కలెక్టర్ శ్రీ యుగంధర్, పరిషత్ అధ్యక్షుడు రాజాపాగి సీతారామరాజుతో కలిసి రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఐ. జి. నాయుడు జిల్లాలో పర్యటిస్తూ, కొందరు రైతులు నిత్యవాలు వేయటం కోసం పొలాలు దున్నడం, నారి కొందరు వాసలు రాగలవన్న ఆశతో నాట్లు వేయడం చూశారు.

జిల్లాలో వర్షిక పరిస్థితుల పరిశీలకుడు కొద్ది రోజులుగా జరుపుతున్న పర్యటన తుది ఘట్టంలో ఆయన విశాఖపట్నంలో బయలు దేరి, రణస్థలందాకా ఉన్న ప్రాంతాలు సందర్శించారు.

శ్రీ నాయుడు పెద్ద భృంగవరపు కోట, నెల్లిపర్ల, భోగాపురం మొదలైన పెక్కు బ్లాకులు చూశారు.

శ్రీ నాయుడు కొన్ని చోట్ల ఆగి, రైతులను కలుసుకొని ప్రశ్నలు వేశారు. రైతులు తమ కష్టాలను చెప్పుకున్నారే గాని, ఎలాంటి విజ్ఞప్తులు చేయలేదు. ఇది చూసి ఆశ్చర్య పడిన శ్రీ నాయుడు నాట్లు దగ్గర్నుంచి, కోతల దాకా అన్ని సమస్యలు చూడ వలసిందని, రైతుల చిక్కులను పరిష్కరించ వలసిందని వ్యవసాయ ఎస్టేట్ అధికారులను ఆదేశించారు.

శ్రీ నాయుడు ఒక చోట వేరుసెనగను పెరికి చూడగా పూమూలుగానుండేపరిమాణంలో మూడవ వంతు గరుసెనగగాయలు కనిపించాయి.

పంచాయతీ రాజ్య సంస్థల కృషిని మెరుగు పర్చేందుకు వాటి అధికారులకు ఆయన సెక్కు. ఆదేశాలనిచ్చారు. (స్వ. వి)

—:o:—

అక్టోబర్‌లో సెక్యులర్ మహాసభ

తెనాలి, సెప్టెంబరు 17:అవుల్‌గోపాల్కృష్ణమూర్తి పర్యటన సందర్భంలో శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సభలో అక్టోబరు నెలాఖరులోగా ఆంధ్రరాష్ట్ర సెక్యులర్ మహాసభ జరుపుటకు నిర్ణయించారు. ఈ దిగువమాని సారధ్య సంఘం సభ్యులుగా నిర్ణయించారు.సర్వశ్రీ గొర్రెపాటివెంకటసుబ్బయ్య, పల్లపోలు సాంబయ్య, గోవరజులపణం, మల్లారి వెంకటరామమూర్తి, మరికొందరని నిర్ణయించటం తీర్మానించారు. రాజకీయానికి, మతానికి సంబంధం వుండరాదని భావించేవారందరూ ప్రతినిధులుగా రావచ్చునని తీర్మానించారు. (స్వ.వి.)

విశాఖ జిల్లాకు 5½ కొట్ల సహాయం

అనావృష్టి నివారణకు అవసరమని పంచాయతీరాజ్ కమిషనర్ వివరణ

విజయనగరం, సెప్టెంబర్ 17 : విశాఖపట్నంజిల్లాలో వెనువెంటనే పోరు కార్యక్రమాలు చేబూనడానికి అయిదుకోట్ల 60 లక్షల రూపాయలు కావలసి ఉంటుందని పంచాయతీరాజ్య కమిషనర్ శ్రీ బి. జె. నాయుడు మొన్న పేర్కొన్నారు.

నెల్లిపర్ల, పంచాయతీసమితివారు ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ నాయుడు ప్రసంగించారు. కోస్తాజిల్లాలలో అనావృష్టి పరిస్థితులను పరిశీలించి అందుకు చేయడానికి ప్రభుత్వంవారు ఆయనను పంపారు. విశాఖపట్నం జిల్లాలో రెండురోజులపాటు పర్యటనను పూర్తిచేసివారు. కూలీలకు ఉపాధికల్పించడానికి మైనర్ ఇరిగేషన్ పనులు, రోడ్లు వేసే పనులు చేబూనడానికి కలెక్టర్‌కు అధికారం యివ్వడం జరిగిందన్నారు.

మన రాష్ట్రంలో అనావృష్టికి గురయిన ప్రాంతాలలో విశాఖపట్నం, అనంతపురం జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. యీ రెండు జిల్లాలలో గత నాలుగు సంవత్సరాలనుంచి వర్షాలు సరిగా లేవు. విశాఖపట్నంజిల్లాలో యంపంచిలి తాలూకా బాగా దెబ్బతిన్నదన్నారు.

అనావృష్టికి గురయిన వారికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా తోడ్పడుతుందని హామీ యిచ్చారు.

శాసనసభ్యుడు శ్రీ పి. సాంబశివరావు పంచాయతీరాజ్య కమిషనర్‌కు స్వాగతం చెప్పారు. తక్కువ బుణాలకోసం 10 లక్షలు మంజూరు చేయాలని, రెండు పవర్ డ్రిల్లరులను ఇప్పించాలని కోరారు. ఎనిమిదికి 11 లక్షలతో ఆసుపత్రి నిర్మించే నిమిత్తం మంజూరు చేయాలన్నారు.

కలెక్టర్ శ్రీ ఎ.వి.శివరామ్, శాసనసభ్యులు శ్రీ జి. సూర్యనారాయణ, తదితరులు ప్రసంగించారు. నెల్లిపర్ల సమితి అధ్యక్షుడు శ్రీ సన్యాసి విజయరామరాజు శ్రీ బి. జె. నాయుడుకు స్వాగతం చెప్పారు.

—:o:—

అధికారభాష బిల్లుపై చర్చ

బాసిల్ల రోజర్లీక్లబ్బు వారిచే ఏర్పాటు

బాపట్ల, సెప్టెంబరు 17 : తెలుగు అధికారభాషకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వంవారి స్వేతపత్రంపై ఇక్కడి లోటరీ క్లబ్‌వారి ఆధ్వర్యంలో రెండు రోజులు గోష్ఠి జరిగింది. క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. నారాయణరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

న్యాయవాదులు, పండితులు గోష్ఠిలో పాల్గొన్నారు.

తెలుగువారిపై హిందీ పదజాలాన్ని రుద్దుతున్న అంశంపైన చాలామంది అసమ్మతాలను వ్యక్తం చేశారు. ప్రాంతీయ పదాలువాడక పోవడాన్ని నిరసించారు.

కాసేపు సభ్యుడు శ్రీ కోన ప్రభాకరరావు వందన సమర్పణ చేశారు.

తూర్పుగోదావరిలో 3 కొట్లు సహాయం

అనావృష్టిని ఎదుర్కొనడానికి పథకం : మంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, సెప్టెంబర్ 17—తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం కళా వెంకట్రావు కాంగ్రెసు భవనములో శ్రీ వి. వి. కృష్ణంరాజు ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన జరిగింది.

శ్రీ లోట రామస్వామి పంచాయతీరాజ్య మంత్రి మెట్ట ప్రాంతాలలో రూర్బు గోదావరి జిల్లాలో కూడా అనావృష్టివల్ల కరువు ఏర్పడింపనీ, సక్రమంగా పేదవాళ్లకు ఉపాధికలిగించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. గ్రామాలలో పంచినీటి సదుపాయం కలిగించడానికి తీవ్ర కృషి జరుగుతున్నదనీ, గాంధి శత జయంతి నాటికి మంచి నీళ్ళు లేని గ్రామం లేదు అని అనిపించాలని ప్రభుత్వం కార్యక్రమం జరుపుతుందని చెప్పారు. కాంగ్రెసు వాదు లందరు కరువు పనులలో, విద్య శాఖలలో, డబ్బు వృధా కాకుండా చూసే బాధ్యత, ప్రజలకు సరిగ సహాయము అందే కృషి చేయాలని సెచ్చరించారు. కాంగ్రెసువాదులు వ్యాపారపరిశీలనలో ఈ ధర్మాన్ని నిర్వర్తిస్తే, ప్రజల కష్టాలను ఆదుకొన్నట్లు అవుతుందనీ, కాంగ్రెసు పటుకబడిని పెంచినట్లు అవుతుందనీ మంత్రి ఉద్బోధించారు.

నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి, హాల్లాడుతూ అనావృష్టికి గురి అయిన ప్రాంతాలు చూస్తున్నామన్నారు. ప్రభుత్వంపై వచ్చే విమర్శ కాంగ్రెసు కార్యకర్తలవల్ల తెలుసుకుంటే ముఖ్యమంత్రికి నివేదించగలమన్నారు. ఈ జిల్లా పరిస్థితులు ప్రభుత్వం గుర్తించిందనీ, దీని సదుర్కొనడానికి సిద్ధంగా వుందనీ, ఈ జిల్లాలోనే పనులు కల్పించడానికి 3 కోట్ల రూపాయలవ్యయక్రమం రూపొందించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ధాన్యం కొరతలేదు. జిల్లా కాంగ్రెసు ఎన్నికలు కూడా త్వరలో వచ్చినందున, తగాయాదులు లేకుండా సక్రమంగా ఎన్నికలు నిర్వహించుకొని, జిల్లా కాంగ్రెసు గౌరవాన్ని పెంపొందించుకోవాలన్నారు. పీ. డబ్ల్యు. డి. శాఖలో జరిగే వ్యవహారాలు లోపాలు కాంగ్రెసు కార్యకర్తలు సంగ్రహించి ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా కోరారు.

శ్రీ మొసలికంటి తిరుమలరావు, ఎం. పి., కాంగ్రెసు నైతిక పతనం పొందిందనీ, తిరిగి దీన్ని సంస్కరించి, శుద్ధి చెయ్యడానికి, ప్రజల అభిమానం పొందడానికి, సహకారంతో తప్పులు చేసిన వారిని శిక్షించగలిగితేనే సాధ్యమవుతుందని చెప్పారు. శ్రీ సూకల రాజు, విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ పలాది పెద్దసోరెడ్డి, కాంగ్రెసు సంస్థలో లోటు బాట్లను పరిరక్షించడానికి కాంగ్రెసు నాయకులు ప్రయత్నించవలసినదిగా కోరారు.

దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు మాట్లాడుతూ రాజోలుతాలూకాలో మలికిపురంలో అక్టోబరు 4, 5, 6 తారీఖులలో కాంగ్రెసు కార్యకర్తల రాజకీయ శిక్షణ శిబిరము నిర్వహిస్తారన్నారు. కాంగ్రెసు ఎన్నికలు సమన్వయంగా, సమిష్టిగా, పోటీలు లేకుండా జరిపించవలసిందిగా కోరారు.

జూట్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. వి. వి. కృష్ణంరాజు ఎం. ఎల్. ఏ., వందన సమర్పణ గావించారు.

—:o:—

సాగునీరు తాటిపూడి రిజర్వాయర్ నీరు

విశాఖ జిల్లా కలెక్టర్ వివరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 17: పరిస్థితులు అనుకూలిస్తే సాగునీరు తాటిపూడి రిజర్వాయర్ నీటిని విడుదల చేయడానికి తాము, అధికారులు అత్యంతతోడ్పడుతున్నారు అని విశాఖజిల్లా కలెక్టర్ శ్రీ శివరామ్ మొన్న యిక్కడ చెప్పారు.

రిజర్వాయర్‌లో నీటిమట్టం తగ్గిపోయి నందున సాగునీటి సరఫరా నిలిపివేయవలసి వచ్చినదని ఆయన అన్నారు. అయితే ఈ విషయాన్ని పరిశీలనలోనే వుంచి, సాధ్యమైనప్పుడు సాగునీటిని విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

విజయనగరం పంచాయతీ సమితి సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు. దేనిమీద్బోర్డు సభ్యుడు శ్రీ బి. జె. నాయుడు కూడా సమావేశానికి హాజరయినారు. (స్వ. వి.)

—:o:—

లయన్స్ క్లబ్ శుభ్రులకర్తవ్యం

డా॥ మోదరపాండే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 17: దేశంలో చిత్తశుద్ధి, సేవాభిరతి కొరవడినదని వాటిని పెంపొందించడానికి లయన్స్ క్లబ్ సభ్యులు ఉత్పత్తి ఛేయాలని లయన్స్‌క్లబ్ గవర్నర్ శ్రీ ఏ. దామోదరపాయ్ 9వ తేదీ రాత్రి యిక్కడ ఉద్ఘాటించారు. లయన్స్ సభ్యులు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆయన అన్నారు. సభ్యత్వం పెంచటానికి కూడా కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. స్థానిక లయన్స్ క్లబ్‌వారు ఏర్పాటు చేసిన ఈ సభకు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జె. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ సీ.వి.ఎస్. ధన్ స్వాగతం చెప్పారు. శ్రీ వి. తాతయ్య చౌదరి శ్రీ పాయ్‌కు పరిచయం చేశారు.

శ్రీ ఎ. కె. సుందరరావు క్లబ్ సభ్యులు చేపట్టవలసిన 12 మాత్రాలను వివరించారు. క్లబ్‌వారు నడుపుతున్న అంధబాలురకు చెందిన బాలబాలికలు గేయాలు పాడారు. మాజీ కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

ఒక అమూల్య గుణ పాఠము



MICO

LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కం., లిమిటెడ్, బెంగళూరు.

అత్యున్నత స్థాయికే మైక్రో నిలబడుతుంది

ABP-MICO-151 TEL

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. ఏకాదశి

1968సం. సెప్టెంబరు 18 బుధవారం బుధః ఏకాదశి సా. 7.35, పుష్యమి: రా. 12.4, వర్జ్యం: ఉ 7.0 మొదలు 8.50 వరకు.

1968సం. సెప్టెంబరు 19 గురువారం గురు: ద్వాదశి: సా. 7.47, ఆశ్లేష: రా. 12.48, వర్జ్యం సా. 1.15 మొదలు 2.54 వరకు

ఆంధ్రపత్రిక

ఒరతేతుమి యెవరిందిన
వర్ణకార యాజ్ఞసేయము తన మనవబునకగుదా
నొరులకు నని పేయకునికి
పరాయణుడు పరుసు ధర్మతథమున కెల్లన్.
(మహాభారతము.

శ్రీ కీలకనామ సం. భాద్రపద బ. ఏకాదశి
బుధవారం

సమ్మె లతః సమస్యలు

ప్రజాస్వామ్యంలో సమ్మె అన సాధకాశం ఉంది. సదే సమయంగా సమ్మెలు వద్దని చెప్పడానికి అధికారం వుంది. సమ్మె జరపడం కొన్ని సందర్భాలలో న్యాయమనున్నా, కొన్ని సందర్భాలలో అన్యాయమనున్నా అవుతుంది. ఒక సమ్మెను జరుపుతున్నప్పుడు, లేక జరపాలను కున్నప్పుడు ఆ జరపాలను తలపెట్టినవారు తమ వాదాన్నే గాక ఎదిరి వాదాన్ని, దేశంలోని స్థితిగతులనుగూడా పరిశీలించుకోవాలి. అట్లాకాని సమ్మె కేవలం అయి, సానుభూతిని, ఆకర్షణను పొంద లేని స్థితిలో పడిపోవచ్చు.

ఇప్పుడు చూస్తే దేశం ఆర్థిక పరిస్థితి ఏ విధంగానూ బాగుండలేదు. దేశంలో పరిస్థితులు గూడా చెప్పుకోదగినవిగా లేవు ఒక మూల అతివృష్టి వలన, ఇంకో మూల అనావృష్టి వలన దేశం బాధపడుతున్నది. అది ప్రజలు భోజనం ఉండీ, ఈ జీవితం గడుపుతున్నారు. దేశంలో పరిస్థితులు బాగున్నాయని అనుకున్నప్పుడు, మూడు పంతులకు పైగా ప్రజ రోజుకు నూటిన మూడణాలమీద జీవించవలసి వస్తూ వున్నదని పూర్వం ఒకసారి సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డా. రామ్ మనోహర్ లోహియా అని ఉన్నారు. ఇప్పుడు ఈ ఆర్థిక తీర్మానాలలో ఈ స్థితి మరీ అధోగతిగా వుండి వుంటుంది.

ఇటువంటి పరిస్థితులను అన్నింటినీ, సమ్మెలకు దిగేవారు దృష్టిలో పెట్టుకోవాలి. ఆ సమ్మె తలపెట్టినవారు ప్రభుత్వోద్యోగులు. అందులోనూ కేంద్ర ప్రభుత్వోద్యోగులు అయి నప్పుడు, ఈ ఆలోచనయొక్క అవసరం మరీ ఎక్కువ అయి ఉంటుంది. ఇప్పుడు ఈ తలపెట్టిన సమ్మె - అది లాంఛనపు సమ్మె అయినా - న్యాయమైనదా, కాదా అన్నది సమస్యకాదు. దేశంలో ఉన్న పరిస్థితులు సమ్మెలు మొదలైనవానికి అనుకూలంగా ఉన్నాయా అన్నదే ఇప్పుడు సమస్య.

సిబ్బంది కోరుతున్న కోర్కెలన్నీ సమంజసమైనవే కావచ్చు. కాని ఒక్కటిమాత్రం ఇప్పుడు ఆలోచించతగిన విషయం అవుతున్నది. అవసరాలను బట్టి వేతనాలు నిర్ణయించే ఏర్పాటు అన్న స్థితికి మన ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందిందా అన్న విషయాన్ని అంతా ఆలోచించవలసి

[illegible] ప్రభుత్వ సిబ్బంది, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది ఉన్నారంటే, వారు అన్ని విషయాలు తెలిసినవారు. కాబట్టే ఇప్పుడు వారు అన్ని విషయాలను ఆలోచించవలసిన అవసరం అధికంగా ఉన్నట్లు తోస్తుంది.

అదీగాక, సమ్మె అంటూ తలపెడితే, అది కార్మికవర్గంలో సంఘటనకు దారితీసేది అయి నప్పుడు కొంతవరకు ప్రయోజనకారి కావచ్చు. కాని ఇప్పుడు ఈ తలపెట్టబడిన లాంఛనపు సమ్మె కార్మికవర్గంలో సంఘటనకు కాక విఘటనకు దారితీసింది. కొన్ని యూనియన్లు ఈ లాంఛనపు సమ్మెనుంచి చేతులు కడుక్కున్నాయి బయట సమ్మెను గురించి మాట్లాడుతున్న నాయకుల పద్ధతిని చూస్తే, జనానికి దిగ్భ్రాంతి కలుగుతున్నది. కొన్ని సందర్భాలలో ఈ నాయకులు సిబ్బంది శ్రేయాన్ని ఆకాంక్షించి వ్యవహరిస్తున్నారా, లేక తదితరమైన ఉద్దేశ్యం ఏమన్నా ఇప్పుడు ఉన్నదా అనిపిస్తున్నది.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను జారీ చెయ్యబడిన ఆర్డినెన్సు కఠినంగా ఉంది. అందులో ఉద్దిష్టమైన శిక్షలు కఠినంగా వున్నాయి. శాంతాన్ని ఉల్లంఘించడం జరుగుతున్నప్పుడు ఇటువంటి కఠిన శిక్షలు సమంజసం అని కొందరువాదించవచ్చు. కాని ఈ స్థితిని అత్యంతము మానవీయ దృష్టితో ఆలోచించాలి ఇది ఉభయత్రా జరగాలి. ఈ వ్యవహారంలో ప్రభుత్వం చేస్తామంటున్న పనులకు కొన్ని యూనియను ఆమోదించాయి. తక్కిన వారికి ఆ పనులు ఎందుకు పొసగడం లేదు అన్నదే ఇప్పుడు సమస్యవుతున్నది. కిరువురు త్యాన్ని జీతంలో కలపడం విషయంలో మంతనాలకు ప్రభుత్వం ఆమోదించింది. గజేంద్ర గడ్కర్ సంఘం నివేదికి రాగానే వేతన సంఘం వెయ్యడాన్ని గురించి ఆలోచిస్తానన్నది. ఈ లోగా తొందర ఎందుకని ఎవరికన్నా అనిపిస్తుంది. కొందరు ఇది అనీ, జాప్యానికి పద్ధతులు అని అనవచ్చు. జాప్యం అన్నది జరగకుండా పనులు ఎక్కడి, ఎప్పుడు జరిగాయి గనుక? అదీగాక ప్రజాస్వామ్యం ధర్మంయొక్క ఆచరణలో అంతా గుర్తించవలసిన అంశం ఒటి వుంది. ఇప్పుడు అందరూ ముందుకు పోవడమే ఆశయం. అయితే అది రాజీతో సామరస్యంతో, దేశంయొక్క సుస్థితికి భంగంకాని పద్ధతిలో జరగవలసి వుంటుంది. ఈ విషయాన్ని అటు ప్రభుత్వము, ఇటు సిబ్బందికూడా మనస్సులో పెట్టుకొని, దేశం ఎదుర్కొంటున్న ఈ క్లిష్టస్థితిలో ఆలోచనలకు దిగవలసి ఉంటుంది.

త్రిగుణసేన్ సభలో విద్యార్థుల అల్లరి

త్రివేంద్రం, సెప్టెంబరు 16: కొంత మంది విద్యార్థి ప్రదర్శకులు హిందీ వ్యతిరేక ప్రదర్శనలను చేస్తున్నందుకు ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కేంద్ర విద్యామంత్రి డా: త్రిగుణసేన్ నేడు తమ ప్రసంగాన్ని మధ్యలో నిలిపివేయవలసి వచ్చింది.

"హిందీదుర్ - ఉపన్, త్రిగుణసేన్‌ను కకుపెట్టు" అంటు విద్యార్థులుగోలచేశారు.

"నేను చెప్పేది విదుర్లారికి మీకు ఇష్టం లేకపోతే నేను పోయాడను" అంటూ డా: సేన్ తమ ప్రసంగాన్ని పరిమించి కూర్చున్నారు.

ఈ బహిరంగసభ అఖిలభారత సెకెండరీ పాఠశాల ప్రధాధ్యాయులుఆధ్వర్యంలో జరిగింది.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మహమ్మద్‌కోయా వెంటనే లేచి నిలబడి కొంతమంది విద్యార్థులు అల్లరిచేయడంతో సభను నిరవధికంగా ముగిస్తున్నట్లు ప్రకటించారు.

సైబందిన పరిపాలనలో మంత్రుల జోక్యం తగదు

పరిపాలనా సంస్కరణలసంఘం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17: తన మంత్రిత్వ శాఖలలో అవకతవకలు జరుగుతున్నట్లు తెలిసినప్పుడుగాని, లేదా విధానాలు నిబంధనలు, మార్పు చేసే అవసరం ఏర్పడినప్పుడుగాని కేంద్రమంత్రి జోక్యం చేసుకోవాలి తప్ప, పైబడిన పరిపాలనలో జోక్యం చేసుకోరాదని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించింది.

ఒక మంత్రిత్వశాఖలోని కార్యదర్శులు, ఉద్యోగులు మంత్రికి గల ఇబ్బందులను అర్థం చేసుకుని, విధి నిర్వహణలో గురుతరమైన బాధ్యతవహించాలని, మంత్రితో కార్యదర్శికి గల సంబంధం విదేయతతో కూడినదిగాను, కార్యదర్శితో మంత్రికిగల సంబంధం విశ్వాసంతో కూడినదిగాను వుండాలని ఈ సంఘం సిఫారసు చేసింది.

ఈ నివేదికలో ఎనిమిది అధ్యాయాలు, అనేక సిఫారసులు వున్నాయి. దీనిలో మొత్తం 210 పేజీలు చేసిన పేజీలు వున్నవి.

కేంద్ర మంత్రివర్గంలో ప్రధానమంత్రి, దేశీయాంగ మంత్రి, విదేశ వ్యవహారాలశాఖ మంత్రి, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి రైల్వేమంత్రి, కార్మికమంత్రి, రక్షణమంత్రి, పర్క్స్, హౌసింగ్ సప్లైలమంత్రి, వాణిజ్య పరిశ్రమల మంత్రి, లోహాలు, రసాయనాలు, చమురు శాఖమంత్రి రవాణా, టూరిజం శాఖ మంత్రి, కమ్యూనికేషన్సు, రేడియో. సమాచార శాఖమంత్రి. ఆహార, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రి పుండాలని సిఫారసు చేయబడింది.

ప్రస్తుతం అమలులో వున్న మంత్రివర్గ స్థాయి సంఘాలను పునర్వ్యవస్థీకరించాలని, ముఖ్యమైన ప్రభుత్వ కార్యకలాపాలను వాటికి అప్పగించాలని ఒక్కొక్క స్థాయి సంఘంలో ఆరుగురు సభ్యులకు మించి వుండరాదని ఈ సంఘం చేసిన సిఫారసులకు సంబంధించిన శాఖల ముఖ్యులు కూడా సభ్యులుగా వుండాలని సూచించబడింది.

కొన్ని సమస్యలపై దర్యాప్తు జరిపేందుకు ప్రతి మంత్రివర్గ స్థాయి సంఘానికి, కార్యదర్శుల కమిటీ జతపరచాలి.

కేబినెట్ కార్యదర్శి సమన్వయ కార్యకలాపాలకే పరిమితంకారాదని ప్రధాని, మంత్రివర్గం, ముఖ్యమైన విధాన విషయాలలో ప్రధాన సలహాదారుడుగా కూడా వ్యవహరించాలని సిఫారసు చేయబడింది.

కేబినెట్ కార్యదర్శి సాధారణంగా మూడు, లేదా నాలుగేళ్ల పాటు పనిచేయాలి.

మంత్రులు, సివిల్ ఉద్యోగులు, పార్లమెంటుకు సంధ్యగల సంబంధాలను ప్రస్తావించి ఈ నివేదిక క్రింది విధంగా తెలిపింది:

ప్రధానమంత్రి, మంత్రులందరినీ వ్యక్తిగతంగాను, సమష్టిగాను నెలకొకసారి కలుసుకుని విధానాలు, కార్యక్రమాల అమలులో పురోగతి గురించి, పరిపాలనా సామర్థ్యం పెరుగు పడేందుకు గైకొనవలసిన చర్యలను గురించి చర్చలు జరుపుతుండాలి. ఈ చర్య వల్ల వివిధ మంత్రిత్వ శాఖలలో సామర్థ్యం పెరుగుతుంది.

ప్రధాన మంత్రి తన మంత్రివర్గ సహచరులను ఎన్నిక చేసుకొనడంలో వారి రాజకీయ స్థాయిని, విజ్ఞాయితీని, నిర్ణయాలు తీసుకొనడంలోగల సామర్థ్యాన్ని ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకోవాలి.

మంత్రి ఏడాదికి రెండు వారాల శలవు తీసుకుని గ్రంథ పఠనానికి, విశ్రాంతి తీసుకొనడానికి ఆ కాలాన్ని వినియోగించాలి.

మంత్రులు తమ ఆస్తులు, అప్పులకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి యేటా లోకపాల్‌కు తెలియపరచాలని, ఏ మంత్రి గాని ఇలా చేయడంలో విఫలమైతే ఆ విషయాన్ని లోక్‌పాల్ పార్లమెంటుకు తెలియపరచాలి.

మంత్రులలో, సివిల్ ఉద్యోగుల వ్యక్తిగత సంబంధాలు పెరగడాన్ని తగ్గించడానికి ప్రధాన మంత్రి, కేబినెట్ కార్యదర్శి సహాయంతో తగు చర్యలు తీసుకోవాలి.

పెద్ద సమస్యకు సంబంధించిన విధానాన్ని రూపొందించడంలో విఫలమైతేనేం, రూపొందించబడిన విధానాన్ని అమలు పరచడంలో లోపాలు జరిగితేనేం, ఇతర ముఖ్యమైన సమస్యలపట్ల లగిన శ్రద్ధ చూపని పక్షంలోను, వీటికి మంత్రియే బాధ్యత వహించాలి.

సమిష్టి బాధ్యత

మంత్రివర్గం సమష్టిబాధ్యత సూత్రాన్ని గట్టిగా పాటించాలి.

(అ) మంత్రివర్గం, మూలవిధానాలపై పూర్తి ఏకాభిప్రాయానికి రావాలి, అన్ని ముఖ్యసమస్యలపై చర్చించి సమష్టిగా నిర్ణయాలుతీసుకోవాలి. (ఆ) ఒకమంత్రి కేబినెట్ అంగీకారం లేకుండా కొత్త విధానాన్ని లేదా వున్న విధానంలో మార్పులను ప్రకటించరాదు. (ఇ) ఒక మంత్రి తన పోర్టుఫోలియోకు సంబంధంలేని విషయాలపై ప్రకటనలుగాని, మాట్లాడడం గాని చేయరాదు.

సోషల్ సర్వీసులు, ఆర్థిక పరిపాలన, రక్షణ, విదేశ వ్యవహారాలు, ఆహారం, గ్రామీణాభివృద్ధి రవాణాశాఖల పనితీరును పరిశీలించేందుకు పార్లమెంటు స్థాయి సంఘాలను ఏర్పాటు చేయవచ్చును.

ప్రతి మంత్రిత్వ శాఖలోను ప్రధాన అధికారుల కార్యాలయాన్ని ఏర్పాటు జేయాలి. ఆయా శాఖల కార్యకలాపాలలో సమన్వయాన్ని సాధించేందుకు ఈ కార్యాలయాలు తోడ్పడాలి. ఇంతేగాక ప్రతి మంత్రిత్వశాఖలోను ప్రజా సంబంధాల కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

మంత్రికి దిగువన రెండు స్థాయిలలో మాత్రమే పరిశీలనలు జరగాలి.

1) అండర్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ. 2) సంయుక్త కార్యదర్శి, అదనపు కార్యదర్శి, కార్యదర్శి.

ఉన్నతాధికార పరిశీలక బృందం చేసిన సిఫారసులను ఆధారంచేసుకుని పరిపాలనా సంస్కరణల సంఘం ఈ నివేదికను రూపొందించింది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య, నివేదికతో పాటు ప్రధానికి వ్రాసిన ఒక లేఖను కూడా జతపరచారు.

సమ్మె నిర్ణయం మారదు

(1 వ పేజీ తరువాయి

వెళ్లవచ్చునా అనే విషయాన్ని తీవ్రంగా పరిశీలించవలసిందని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

పలువురు నాయకులచే ఆర్డినెన్సు ఖండన

ఆర్డినెన్సును ఖండిస్తూ ఎ.ఐ.టి.యు.సి. ఉపాధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ బాలచంద్రమేనన్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కేరళ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ థామస్, భారత రైల్వే గ్రాడ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల సంఘం యు. పి. శాఖ అధ్యక్షుడు శ్రీ డి. వి. సింగ్, కేరళ రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ శివదాన భారతి, హైదరాబాదులోని కేంద్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ రాంతయ్య, ప్రజాసోషలిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ముత్యం గోవిందరెడ్డి ప్రభృతులు ప్రకటనలు చేశారు.

ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ మిరాకిల్ నిన్న బొంబాయినుంచి ఒక ప్రకటన చేస్తూ సమ్మెను అణచి వేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తప్పక ఫలం కాగలవని, 19 వ తేదీన ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొంటారని చెప్పారు.

దేశ అభివృద్ధిగా యీ విషయంలో ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గాని జోక్యంచేసికొనే అధికారం రాష్ట్రపతికి ఉన్నదన్నారు.

దేశరక్షణ నిబంధనలను ఉపసంహరించుకొన్నతర్వాత ఇలాంటి ఆర్డినెన్సును జారీచేసే పీలు లేదనీ, దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయబడుతుందనీ అన్నారు.

సమ్మెకు మరికొన్ని రైల్వే సంఘాల వైముఖ్యం

భారత రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య అనుబంధ సంఘాలు సమ్మెలో పాల్గొనరాదని యిదివరకే ప్రకటించాయి.

మరికొన్ని రైల్వే ఉద్యోగుల సంఘాలవారు కూడా సమ్మె చేయరాదన్న నిర్ణయాన్ని రైల్వే బోర్డుకు తెలియజేశారు. ఈ సంఘాలు యివి. (1) అఖిలభారత రైల్వే గార్డుల మండలి, (2) అఖిలభారత రైల్వే మినిస్టీరియల్ సిబ్బందిసంఘం,(3)రైల్వే సిగ్నల్, టెలికమ్యూనికేషన్ సిబ్బంది సంఘం, (4) దిపోల్‌లోని పట్టాను రైల్వే ఉద్యోగుల సంఘం, (5) భారతీయ లోకో రన్నింగ్ సిబ్బంది సంఘం (లక్నో), (6) ముర్రాబాద్‌లోని ఉత్తర రైల్వేగార్డుల కాంగ్రెస్, (7) సోరనూర్‌లోని దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘం.

సమ్మెరోజున వివిధ ప్రాంతాలలో ఏర్పాట్లు

మద్రాసునుండలంలోతంతి,తపాలాటెలిఫోన్ సర్వీసులను చాలవరకు తగ్గిస్తారు. మద్రాసు ఓవర్‌సీస్‌పోస్టాఫీసు, మౌంట్‌రోడ్‌పోస్టాఫీసు,ఇతర ప్రధాన బట్వాడా ఆఫీసులను తెరచిఉంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

టెలిగ్రామములను అన్ని తంతితపాలా కార్యాలయాలలోను తీసికొంటారు. అయితే వాటిని పంపడం అవసరం కావచ్చు. అత్యవసర తంతులు బట్వాడాకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అస్సాం, నాగాలాండు, మణిపూర్, త్రిపురలలో సామూహికపు సర్వీసులు మాత్రం ఉండగలవని అస్సాం సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్ కె. ఆర్. డి. అత్యంగాల్ షిల్లాంగ్‌లో చెప్పారు.

బెంగాల్‌లో విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

ఈ నెల 19 ఎ తేదీనుంచి నిరవధికంగా సమ్మె చేయాలని పశ్చిమ బెంగాల్ విద్యుత్ బోర్డు ఉద్యోగులు నిశ్చయించారు. ఇందువల్ల ఏర్పాటైనంతవరకు విద్యుత్తును మామూలుగా సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగినట్లు బోర్డు ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉద్యోగులను కొందరిని రిట్రెంచ్ చేసినందుకు, మరికొందరిని సస్పెన్షన్‌లో ఉంచినందుకు నిరసనగా యీ సమ్మె తలపెట్టారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అర్డినెన్సు దుష్టాత్మ యీ సమ్మె చట్ట విరుద్ధమైనదని ఆయన అన్నారు.

సమ్మెలకు పాల్పడవద్దు

అఖిల భారత తంతితపాలా ఉద్యోగుల ఫెడరేషన్ సహాయ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 17 : 19వ తేదీన జరుపుటకు తలపెట్టిన సమ్మె అనాలోచితమనీ, సమయోచితం కాదనీ, తప్పుడు సలహా ననుసరించి సంకల్పించబడిందనీ, ఈ కారణంగా అఖిలభారత తంతి తపాలా (అలిండియా అండ్ పి. టి) ఉద్యోగుల ఫెడరేషన్ కేంద్రకార్యవర్గం సమ్మెను బలపరచరాదని నిర్ణయించినందున ఈ ఫెడరేషన్ సభ్యులు ఇతరులు బెదరింపులకు లొంగరాదనీ, ఆ రోజు డ్యూటీకి హాజరు కావాలనీ, ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ వి. వాసుదేవన్ నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తంతితపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య (నేషనల్ ఫెడరేషన్) అదేశానుసారం నిన్నటి నుంచి కొందరు తంతి తపాలా ఉద్యోగులు "నిబంధనల ప్రకారం పని" ఉద్యమం ప్రారంభించబడ్డట్లు, 18వ తేదీన కలం సమ్మె జరుపనున్నట్లు తెలుస్తున్నదనీ, అఖిలభారత తంతి తపాలా ఉద్యోగుల ఫెడరేషన్ సభ్యులు, సానుభూతిపరులపై ఆదేశాలను పాటించక మామూలుగా పనిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వపైఖరి మారకపోతే రేవుకార్మికుల సమ్మె తప్పదు

సమాఖ్య అధ్యక్షుడు కులకర్ణి హెచ్చరిక

కొచ్చిన్, సెప్టెంబరు 17: రేవులలో పని చేసే వారికి అవసరం ప్రాతిపదికగా యిచ్చే వేతనాన్ని మించి న్యాయమైన వేతనం యివ్వాలని, ఒకే రకమైన పని చేసే వారందరికి సమానమైన వేతనం, కరవుభత్యం లభించే విధంగా వేతనాల స్కేళ్లను సవరించాలన్న అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య కోరికలు పట్ల కేంద్ర ప్రభుత్వం సమంజసమైన వైఖరి ప్రదర్శించక పోయినట్లయితే సమాఖ్య నిర్ణయించిన ప్రకారం సెప్టెంబరు 24 అర్ధరాత్రినుంచి రేవు రవాణా పరిశ్రమలో సమ్మె అనివార్యమవుతుందని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

సమ్మె అంటూ జరిగితే ఆహార ధాన్యాల నౌకలలో సహా అన్ని నౌకల రవాణా దెబ్బతిన గలదని ఆయన చెప్పారు.

రేవు కార్మికుల వేతన సంఘం లోని పోర్ట్‌ట్రస్ట్ అధికారుల ప్రతినిధులు, సరస వేతన సంఘం ప్రకటించిన సూత్రాల ప్రాతిపదికగా వేతనాలు నిర్ణయించడానికి, జీవన వ్యయంతో కరవుభత్యాన్ని అనుసంధించడానికి నిరాకరించినందున, వేతన సంఘం ఫలవంతమైన సిఫార్సులను చేయలేక పోయిందని ఆయన అన్నారు.

రేవు ఛార్జీలను నామ మాత్రంగా పెంచడం ద్వారా శ్రామికులకు అదనపు జీతాలను యివ్వగల స్థితిలోనే దేశంలోని రేవులు ఉన్నవని ఆయన వాదించారు.

రేవులలో అధికాధికంగా పని జరగాలంటే కార్మికులు సంతృప్తితో వుండటం అత్యవసరమని ఆయన చెప్పారు.

---:o:---

హైదరాబాద్, సెప్టెంబర్ 17— ఈ సంవత్సరారంభంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన "మీ స్వంత టెలిఫోన్‌ను పొందండి" అనే పథకం పట్ల ప్రజలమండి అనుకొన్నంతగా ప్రోత్సాహం లభించనందున విరమించినట్లు టెలిఫోన్స్ జిల్లా మేనేజర్ ప్రకటించారు.

ఆగ్నేయాసియాలో ఆరోగ్య సమస్యలు

అంతర్జాతీయ సహకారం అవసరమని రాష్ట్రపతి జాకిర్ హుసేన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ఆగ్నేయాసియా దేశాలలో ఆరోగ్య సిబ్బంది కొరతను, పోషకాహార సమస్యను ఎదుర్కొనడానికి అంతర్జాతీయ సహకారం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ 20వ వార్షికోత్సవాన్ని, యీ సంస్థ ప్రాంతీయ సంఘం 21వ సమావేశాన్ని రాష్ట్రపతి నేడిక్కడ ప్రారంభిస్తూ, భయం కారణంగానే ప్రపంచంలో రాజకీయ సంఘర్షణలు చెలరేగుతున్నాయనీ, ఎలాంటి సంఘర్షణకు అవకాశంలేని ఆరోగ్యం వంటి విషయాలలో హెచ్చు అంతర్జాతీయ సహకారం ద్వారా రాజకీయ, ఆర్థిక సమస్యల పరిష్కారానికి దోహదం చేయవచ్చుననీఅన్నారు.

వివిధ దేశాల మధ్య మైత్రిని సాధించడానికి ప్రాంతీయ సంఘం వినియోగపడగలదనే తాము విశ్వసిస్తున్నామన్నారు.

ఈ సమావేశం వారం రోజులు జరుగుతుంది. ఈ సమావేశానికి భారత్, అఫ్ఘనిస్తాన్, బర్మా, సింహళం, ఇండోనీషియా, మాల్దీవ్ దీవులు, మంగోలియా, నేపాల్, తాయిలాండ్ తొమ్మిది దేశాల ప్రతినిధులు హాజరయ్యారు

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన, వర్ధమాన దేశాల ఆరోగ్య సమస్యలు ఆ దేశాలకే పరిమితమైనవంటూ, ఈ దేశాల ప్రధాన సమస్యలలో బలవర్ధక ఆహారం ఒకటి అన్నారు. ఆహారంలో పోషక పదార్థాలు సరిగాలేనందున, ఈ దేశాలలో చిన్న పిల్లలలో 70 శాతం మేరకు -26 కోట్ల 60 లక్షలమంది -బాధపడుతున్నారు. పిల్లల పసితనంలో కలుగుతున్న ఈ ఇబ్బంది ప్రభావం వారి భావి జీవితంపై ఎక్కువగా ఉంటుందనీ, దానిని ఎవరూ చక్కచేయలేరనీపుణులుచెపుతున్నారనారు.ఇలాంటి పెద్ద సమస్యలను అంతర్జాతీయ స్థాయిలో బాగా పరిష్కరించవచ్చు. ఈ రంగంలో సమష్టి కృషికి ప్రాంతీయ సంఘం దోహదం చేయవచ్చు అన్నారు.

ఆగ్నేయాసియాలోని చాలా దేశాలు ఎదుర్కొంటున్న మరో ముఖ్య సమస్య నిధుల కొరతయే కాకుండా, ఆరోగ్య సిబ్బందికొరత. ఈ సమస్య సరిగా పరిష్కారంకాదు. అన్ని దేశాలతోను వ్యవహరించే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ విషయమై తోడ్పడాలి అన్నారు.

మరో ప్రధానవిషయంతంతప్రాంతంలోనిఅన్ని దేశాలలోను ఆరోగ్యానికి సంబంధించిన విద్యా బోధనజనాభా సమస్యను యీ శతాబ్ద ప్రధాన సమస్యగా పేర్కొంటూ, వ్యాధులను, అంటు రోగాలను నివారించడంలో మనం సాధించిన విజయాలు జనాభా పెరుగుదలకు ఒక ముఖ్య కారణమన్నారు. వర్ధమాన దేశాలలోఅధికోత్పత్తికి లీవ్ర కృషి జరిగినప్పటికీ, అదేశాలలో సరియైన ఆహారం లేని వారే ఎక్కువగా ఉన్నారనీ, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి జనాభా పెరుగుదల రేటును తగ్గించడంపై ఆధారపడి ఉన్నదనీ అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రారంభ దశను గురించి ప్రస్తావించి, ఆగ్నేయాసియా దేశాలలో కలరా, మశూచి ప్రబలంగా ఉండేవంటూ భారత దేశంలో ప్రతి ఏటా సదికోట్ల మందికి మలేరియా సోకి, పది లక్షల మంది చనిపోయే వారన్నారు. బర్మా, సింహళం, భారత దేశం, నూల్ దీవులలో కోడ వ్యాధి ప్రబలంగా ఉండేది అన్నారు.

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సుశీల నారాయణ సిన్హా మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని దేశాల ప్రధాన సమస్య బీద ప్రజలకు ఆరోగ్య, వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచడమన్నారు.

ఈ దేశాల వనరులు పరిమితమైనవి కావడం వల్ల ఆరోగ్య కార్యక్రమాలకు యీ దేశాలు తగిన ఖర్చు చేయలేక పోతున్నారు.

రుమేనియాలో 'వార్సా' సేనల విన్యాసాలు

రష్యా ప్రతిపాదనకు బుఖారెస్ట్ వరోధం

బుకారెస్ట్, సెప్టెంబరు 17

వార్సాసంధి సూత్రాలకు కిట్టుబడివుంటూ, జోక్యం చేసుకోకుండా హామీ ఇస్తున్నందుకు ప్రతిగా రుమేనియాలో వార్సారాజ్యాల సేనలు సమష్టిగా విన్యాసాలు జరిపేందుకు అంగీకరించాలని సోవియెట్ రష్యా, రుమేనియాను కోరినట్లు అభిజ్ఞవర్గాలవారు నిన్న ఇక్కడ తెలిపారు.

నల్ల సముద్రతీరం. సోవియెట్ ఉక్రెయిన్ బెసరబియా రుమేనియా బల్గేరియాలు వున్న ప్రాంతంలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్ల నిమిత్తం సోవియెట్ యూనియన్ రుమేనియా ప్రభుత్వానికి సమీప విన్యాసాల ప్రతిపాదనలు పంపినట్లు తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనపై ఈ యేడాది ప్రారంభంలోనే చర్చలు జరిగాయని కాని చెక్ సంక్షోభంవల్లచర్చలలో గతిభంగంఏర్పడిందనీ వార్సా సంధి రాజ్యాల జోక్యం చేసుకుంటాయని రుమేనియా భయపడిందని అభిజ్ఞవర్గాలవారు పేర్కొన్నారు.

రుమేనియాలో భయాందోళనలు ఎంతో తొలగిపోనందున, రష్యా ప్రతిపాదనను ఆమోదించే సూచనలు ఇంతవరకు కనిపించలేదు.

చెకోస్లొవాకియాపై దండయాత్ర జరిగిన తర్వాత జోక్యం జేసుకోబోమన్న హామీలనుంచి వార్సా సంధి రాజ్యాలు ఖాళీలని రుమేనియా గట్టిగా కోరింది.

రుమేనియా అధ్యక్షుడు నికొలయ్ సీయౌసెస్కూ సోవియెట్ వ్యతిరేక వైఖరిని మార్చుకుని, వార్సా కూటమి దేశాలవట్ల విదేయత వెల్లడిస్తూ ఇటీవల ప్రసంగించడాన్నిబట్టి రుమేనియా వైఖరి మారినట్లు పరిశీలకుల అభిప్రాయపడుతున్నారు.

నాటో రాజ్యాలు మధ్యాక్రమణ పద్ధతి జరుపుతున్నందున, వార్సా సంధిరాజ్యాల సమైక్యత అవసరమని రుమేనియన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'స్కింటెయా' సంపాదకీయ వ్యాసంలో హెచ్చరించింది.

మాస్కో, సెప్టెంబరు 13 : అమెరికా గూఢచారి హెలికాప్టర్లు నిన్న చెకోస్లొవాకియా గగన పరిధిని తొమ్మిదిసార్లు ఉల్లంఘించాయని సోవియట్ వార్త పత్రిక ఒకటి నేడు ఆరోపించింది.

దినఫలం

నూతన వ్యవహారాలకు: సెప్టెంబర 18 బుధవారం—సాయంత్రం 7—35 వరకు తిథి మంచిది. తరువాతమంచిదికాదు: నక్షత్రం మంచిది.19గురువారం- సాయంత్రం 7.47 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. (వయోవాలకు: సెప్టెంబరు 18 బుధవారం—సాయంత్రం 7—35 వరకు తిథి మంచిది తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (మూతంగ యోగం మంచిది) 19 గురువారం -సాయంత్రం 7—47 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు. (అమృతయోగం మంచిది) (వర్జ్యమును దుర్ముహూర్తమును గమ

కేంద్ర సిబ్బంది కోర్కెలు సానుభూతితో పరిశీలన: చవాన్ హామీ

సమ్మె నిర్ణయాన్ని పునఃపరిశీలన జరుపవలసిందిగా విజ్ఞప్తి: సమ్మె జరిగితే ప్రభుత్వ యంత్రాంగం సాఫీగా పనిచేయడానికి చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

ఈ నెల 19 వ తేదీన సమ్మె జరపాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసిందిగా కార్మికశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తిరిగి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల కోర్కెలను కేంద్రప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆయన హామీ యిచ్చారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సర్వసభ్య సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, సమ్మె నిర్ణయం కార్యరూపం ధరించినట్లయితే ప్రభుత్వ యంత్రాంగం సాఫీగా, సక్రమంగా పనిచేయడానికి వీలుగా తగు చర్యలను తీసుకోవలసి వుంటుందన్నారు.

మూడు వేతనాలతో కరువుభత్యం విలీనం, కనీస అవసరాల ప్రాతిపదికగా వేతనాలు అన్న రెండు అంశాల మీద యిరువైపులా పట్టనంగా వివాదం ఉన్నదన్నారు.

కరువుభత్యం విలీనానికి సంబంధించినంతవరకు ఉద్యోగుల ప్రతినిధులతో చర్చించి పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, అవసరమైతే మధ్యవర్తిత్వానికికూడా వినియోగించగలదని ఆయన చెప్పారు.

అయితే కనీస అవసరాల ప్రాతిపదికగా వేతనాల కోర్కెను ప్రభుత్వం ఆమోదించలేదన్నారు. అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనాలు, జాతీయ, ప్రాంతీయ వేతనాలు మొదలైన వాటి గురించి కార్మికులు, యజమానుల అభిప్రాయాలను తెలుసుకోడానికి గజేంద్రగడ్కర్ కమిషన్ ప్రయత్నిస్తోందన్నారు. కమిషన్ నివేదిక ఎప్పుడు వస్తుందో గాని ఏప్రిల్‌లోగాని అందగలదను కొంటున్నారు.

ప్రస్తుత పరిస్థితిలో కటినంగా వ్యవహరించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదన్నారు. ప్రజా జీవనం స్తంభించడానికి ప్రభుత్వం అనుమతించబోదన్నారు. కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్‌ను ఆయన సమర్థించారు.

—:o:—

ఎస్టేట్‌ల రద్దు చట్టం

56వ సెక్షనుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 17 : ఆంధ్రప్రదేశ్ ఎస్టేట్‌ల రద్దు, రైత్వారీపట్టాకి మార్పు (ఆంధ్రప్రాంతం) చట్టం, 1948 లోని 56 (1) సెక్షను (కింది అంశాలు, సెక్షనులోకి రాకపూర్వక తలుయిత్తిన వివాదాలకు వర్తించనేరవని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్‌బెంచి నిన్న తీర్పునిచ్చింది.

హైకోర్టుబెంచి ఒకటి వివరణ నిమిత్తం ఫుల్‌బెంచికి ప్రస్తావించిన అంశంపై అభిప్రాయాన్ని తెలుపుతూ పై విధంగాతీర్పునిచ్చింది.

సెక్షను అమల్లోనికి రాకపూర్వం ఏర్పడిన వివాదాలకు 56 సెక్షను వర్తించదని ఫుల్‌బెంచి స్పష్టం చేసింది.

చట్టం అమలుద్వారా ఏర్పడే వివాదం సెటిల్మెంటు ఆఫీసర్‌చే పరిష్కారం జరుగుటకు మాత్రమే 56 వ సెక్షను వీలుకల్పిస్తుంది.

సెక్షను అమల్లోకి రాకముందే ఒక సివిల్ కోర్టుముందుకు వివాదం కొనిపోబడిన పక్షంలో ఆ వివాదాన్ని ఆ సివిల్‌కోర్టు పరిష్కరించవలసిందేగాని సెటిల్మెంటు ఆఫీసరు కాదని హైకోర్టు ఫుల్‌బెంచి తీర్పుచెప్పింది.

—:o:—

పెడనలో బియ్యం మిల్లుపై దాడి

మచిలీపట్నం, సెప్టెంబర్ 17 : పెడనలో ఒక రైస్ మిల్లుపై సివిల్ సరఫరాల శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్.వి. కృష్ణారావు, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ లక్ష్మణ్ నేతృత్వంలో మొన్న దాడి చేసి, మిల్లు చూపిన లెక్కలతో మిల్లులో నమోదు చేయబడిన లియ్యం, ధాన్యం తరిపోతనం చేసిన మిల్లును సీలుచేసి, మిల్లు పార్టనర్, మేనేజరు అరెస్టు చేశారు. 317 క్వింటాల్స్ ధాన్యం, 297 క్వింటాల్స్ లియ్యం, 86 క్వింటాల్స్ నూక స్వాధీనం చేసుకోవలసినదిగా కృష్ణాజిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. వీటి విలువ మొత్తం రు. 53 వేలకు వుంటుందని తెలుస్తోంది. (స్వ.వి.)

సినిమా థియేటర్లపై మరిన్ని పోలీసు అధికారుల దాడి

విజయవాడ, సెప్టెంబర్ 17 : విజయవాడ ఎన్నికల నియమావళి విషయంలో పోలీసు అధికారులు జరుగుతున్నట్టు, అసమానతలు, మొన్నటి స్పెషల్ ఆఫీసర్ శ్రీ మాధవరావు మొన్న నగరంలో రెండు సినిమాథియేటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక థియేటర్‌లో ప్రేక్షకులు 10 మంది, మరో థియేటర్‌లో టికెట్‌లేకుండా 4గురు ఉన్నట్టు కనిపెట్టారు.

మార్చితో అంతమైన మూడు నెలలకు నోటీసు ఎన్నికల ఖర్చు వివరాలు సమర్పించని అభ్యర్థులకు నోటీసులు జారీ చేశారు. ఇప్పటివరకు 5,04,000 రూ॥ జాబితాలో అంతమైన మూడు నెలలకు 4 లక్షల 12 వేల మాత్రమేవచ్చింది. అకస్మాత్తుగా ఇంత మొత్తంతగ్గి పోవడం అనుమానానికి కారణమైంది

అన్నాదురైకి శస్త్ర చికిత్స

నిజయువంతంగా జరిగినట్లు వైద్యుల ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబర్ 17: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురైకి నిన్న ఉదయం ఇక్కడ శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ఆయన గొంతులో నుండి మూడు అంగుళాల దుర్మాంసాన్ని తొలగించి వేశారు.

శస్త్ర చికిత్స నిజయవంతంగా జరిగిందని, అది తమకింతో సంతోషంగా ఉందని శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ లియొదార్‌ముల్లర్ చెప్పారు.

శ్రీ అన్నాదురై క్షుండు శస్త్ర చికిత్స అనంతరం ఉంచే గదిలో ఉన్నారు.

శస్త్ర చికిత్స మూడు గంటలసేపు జరిగింది. డాక్టర్ సి.ఎస్. సదాశివన్, డాక్టర్ రంగనాథన్‌లు డాక్టర్ ముల్లర్‌కు సహాయపడ్డారు.

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

40 స్థానాలకు 93 నామినేషన్లు

కాకినాడ, సెప్టెంబర్ 17 : తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘం సభ్యత్వం ఎన్నికలకు, 17 సమితులలోను, మూడు మునిసిపాలిటీలలోను (కాకినాడ, రాజమండ్రి, పెద్దాపురం) 40 స్థానాలకుగాను మొత్తం 93 నామినేషన్లు దాఖలు అయినాయి. జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ డి. పుల్లారెడ్డి నామినేషన్లను స్వీకరించారు.

పదిన్నర సంఖ్యలో క్రియాశీలక సభ్యులు లేనందున మూడు సమితులలోను, ఆరు మునిసిపాలిటీలలోను స్థానాలకు ఎన్నిక జరుగడం లేదు.

శ్రీ ఎస్.బి. పట్టాభిరామారావు, శ్రీ ఎం. సి.ఎస్ సుబ్బరాజుల వాయకత్వానగల ప్రత్యర్థి వర్గానికి శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శ్రీ పి. సత్యనారాయణమూర్తి నాయకత్వానగల అధికార వర్గానికి మధ్య రాజీ చర్చలు నిన్న ఉదయం ఫలప్రదమైనందున గ్రామ విభాగాల ఎన్నికలు నామినేషన్ పత్రాలను నేడు స్వీకరిస్తారో లేదో అచ్చితంగా తెలియలేదు. ఈ సందర్భంలో పి.సి.సి. ఎన్నికల అధికారిని ఒక పోటుద్వారా ఆదేశాల కోసం తిలా ఎన్నికల అధికారి ఎదురు చూస్తున్నారు. (స్వ.వి.)

16 మందితో కేంద్ర మంత్రివర్గం

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసు: శాఖలు పునర్విభజనకు సూచన

16 మంది సభ్యులతో కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు శాఖలు

అని పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసు చేసింది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17

భారతప్రభుత్వపు యంత్రాంగంపైనా, ఆ యంత్రాంగం పనిచేసే పద్ధతిపైనా పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ హనుమంతయ్య తమ నివేదికను నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి అందజేశారు.

కేంద్రమంత్రిమండలి పరిమాణం సాధారణంగా 40 మాత్రమే వుండాలని సంఘం సూచించింది. అయితే ప్రత్యేక పరిస్థితులలో ఆ సంఖ్య పెంచవచ్చునని, అయితే ఎట్టిపరిస్థితులలోను సంఖ్య 45ను మించరాదని సంఘం పేర్కొన్నది.

మంత్రుల వ్యవస్థలో త్రివిధ పద్ధతి కొనసాగవచ్చునని సంఘం ప్రతిపాదించింది. ఆ పద్ధతి యిది : (1) కేబినెట్ మంత్రులు. (2) సహాయమంత్రులు. (3) ఉపమంత్రులు.

పార్లమెంటరీ కార్యదర్శుల పదవులను పునరుద్ధరించవలసిన అవసరం లేదని సంఘం అభిప్రాయపడింది.

ఉద్యోగులకు సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని వివిధ కేంద్రమంత్రిత్వ శాఖలను విభాగాలను తిరిగి వర్గీకరించాలని కూడా సంఘం సూచించింది.

ఒక ప్రత్యేక సహాయమంత్రిని లేదా ఉప మంత్రిని ఒక కాబినెట్ మంత్రిత్వశాఖకు అనుబంధంచేసే టప్పుడు ప్రధానమంత్రి ఆ కేబినెట్ మంత్రిని సంప్రతించాలని సంఘం సూచించింది.

ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా ప్రధానమంత్రికి, ఉప ప్రధాని రూపంలో సంబంధమైన సిద్ధత వుండాలని సంఘం తెలిపింది.

ఉపప్రధాని తన సొంత పార్టీపాలియోతో పాటు ప్రధానమంత్రి సముచితమని భావించిన అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని సంఘం సిఫారసు చేసింది.

ప్రధానమంత్రి ముఖ్యమైన నియామకాలతో సంబంధాన్ని కలిగివుండడం కొనసాగించాలని నెలకొకసారి జిల్లా ముఖ్యమైన శాఖల కార్యదర్శులతో పేర్కొనగాగాని, కనీసగాని సమావేశాలు జరుపుతుండాలని సంఘం పేర్కొన్నది.

ప్రధానమంత్రి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను నిర్వహించరాదని, మార్గదర్శకత్వం, సమన్వయం, పర్యవేక్షణ జరుపుతుండాలని సంఘం వివరించింది.

కొన్ని శాఖలను జూనియర్ మంత్రులు స్వతంత్రంగా నిర్వహించే యిచ్చటి పద్ధతి మంత్రివర్గం విధానానికి విరుద్ధం చేయడానికి అనువయినదికాదని సంఘం అభిప్రాయపడింది.

జూనియర్ మంత్రుల అధికారాలను విధులను నిర్వచించాలని సంఘం సూచించింది.

ప్రధాన నివేదికతోని పెక్కు సిఫారసులను వ్యతిరేకిస్తూ, సంఘం సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ వ్రాసిన 13 పుటల అభ్యంతరపత్రాన్ని కూడా నివేదికతో జతపరిచారు.

ప్రభుత్వం ప్రయోజనదాయకంగా, వేగంగా పనిచేయడానికి మంత్రివర్గం 16 మంది మంత్రులతో కూడినదిగా వుండాలని సంఘం సిఫారసు చేసింది.

మంత్రిత్వ శాఖలను, విభాగాలను ఈ గానికి బదలాయించాలి.

చైనా గగనంలో రష్యా విమానాలు

మాస్కోకు పెకింగ్ నిరసన

టోక్యో, సెప్టెంబర్ 17 : సోవియట్ సైనిక విమానాలు గుటలో గూఢచారి కార్యకలాపాలకోసం కమ్యూనిస్టు చర్యలకోసం చైనా గగనతలంలోకి చొచ్చుకొని వచ్చాయని చైనా పత్రిక ఆరోపించింది.

తీవ్రమైన ఈ సంఘటనలపట్ల చైనా విదేశాంగశాఖ సోవియట్ యూనియన్‌కు నిరసన తెలిపింది. టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

కంది విధంగా పునర్వ్యవస్థీకరించాలని సంఘం సిఫారసు చేసింది. సిబ్బంది వ్యవహారాలకు సంబంధించి కొత్త విభాగాన్ని ఏర్పాటుచేయవలసి ఆధ్యర్యం క్రిందకు తేవాలి. పరిపాలనా సంస్కరణల విభాగం ఉపప్రధాని అధ్యక్షతలో ఉండాలి. రక్షణ మంత్రిత్వశాఖతోపాటు పరిశోధనా, అభివృద్ధి సంస్థ, విభాగాలలోగాక ప్రధాని మంత్రిత్వ శాఖలోనే ఉండాలి. రెవిన్యూ, భీమా విభాగం ఉపప్రధాని అధ్యక్షతలో ఉండాలి. రెవిన్యూ, భీమా విభాగాన్ని రెవిన్యూ ఆదాయం విభాగంగా పునర్వ్యవస్థీకరించాలి. భీమాను ఆర్థిక వ్యవహారాల విభాగానికి బదలాయించాలి.

Kirloskar

వేరుసెనగ మెషీన్లు

మీకు వేరుసెనగ కాయలోని ప్రతి గింజ శుభ్రంగా వస్తుంది. కమతగింజలన్నిటిని బాగుగా పైకితీసి కిర్లోస్కర్ వేరుసెనగ మెషీన్లే మీరు ఎంచుకొంటారు. తక్కువ కాలములో ఎక్కువ పనిచేసే యీ వేరుసెనగ మెషీన్లు మీకు లాభకరంగా ఉంటాయి. అవి వ్యవసాయదారులకు, వ్యాపారులకు మరియు పరిశ్రమదారులకు ఏకరీతిగా ఉపయోగపడతాయి. మీ అవసరములకు తగిన దానిని ఎంచుకోండి.



* అంతా చేతితో పనిచేసే వేరుసెనగ మెషీను
* కిర్లోస్కర్ బ్రాండ్ విద్యుచ్ఛక్తితో పనిచేసే వేరుసెనగ మెషీను
* కిర్లోస్కర్ బ్రాండ్ చేతితో తిరిగిన విద్యుచ్ఛక్తితో పనిచేసే వేరుసెనగ మెషీను

తయారుచేయువారు

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., ఉద్యోగ భవన్, ఆబిడ్ రోడ్, హైదరాబాద్—9.

సమ్మె చేయరాదని పలువురు కేంద్ర వుద్యోగుల నిర్ణయం

—నిజలింగప్ప హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

సెప్టెంబరు 19 వ తేదీ లాంఛనప్రాయమైన సమ్మెలో పాల్గొనరాదని ఇంకా అనేకమంది, రైల్వే, తపాలా, తంతిశాఖలు, తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ నిర్ణయాన్ని సోమవారంనాడు ప్రకటించారు.

ఈ నిర్ణయాలు వెల్లడయినవిధంగా సమ్మె సంకల్పం వెనుక రాజకీయ దురుద్దేశ్యం వుందని, యదార్థాన్ని పెద్దసంఖ్యలో ఉద్యోగులు గ్రహిస్తున్నారని తమకు సంతోషం కల్గినదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఉద్యోగులపట్ల తమకు సానుభూతి వున్నదని, వారికి సంతృప్తి కల్గించుటకు అందరం శాయశక్తుల ప్రయత్నిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

అయితే దుష్టుక్కడనుంచి తప్పాలు వారిలో విచక్షణతల్గినవారు ఇతరుల విషయం కూడా ఆలోచించాలి, మనలో ఇంకా అనేకులను సరిదిద్దవలసివుంది అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

అయితే సమ్మెనిర్ణయంలో ఏ మార్పు లేదని కేంద్రఉద్యోగుల సంయుక్త కార్యనిర్వహణ సమితి సోమవారంరాత్రి ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఉద్యోగులకు ప్రభుత్వం "సంప్రదింపుల ద్వారా వివాదాలు పరిష్కారానికి ఆమోదింపబడిన అన్ని పద్ధతులను" నిరాకరించింది. దీనివలన ఉద్యోగులకు ఒక్క సమ్మెచేయటమే మార్గంగా మిగిలింది అని ఒక తీర్మానంలో సంయుక్త కార్యనిర్వహణ సమితి పేర్కొన్నది.

ఆర్డినెన్సు తీవ్రమైనదనీ, మానవసంబంధాలలో పొందాలనానికి, ఆత్మగౌరవానికి అది భంగకరం అని తీర్మానం వివరించింది.

అంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం కార్యవర్గం ఆదేశం

సమ్మెచేసే కేంద్ర ఉద్యోగుల స్థానంలో పనిచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ఎట్టి ఆదేశాలను పాటించవద్దని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం కార్యవర్గం విజయవాడలో సమావేశమై రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సెలవునిచ్చింది.

ఆర్డినెన్సు "ప్రజాస్వామ్య వ్యతిరేకం" అని ఒక తీర్మానంలో పై కార్యవర్గం నిందించింది.

వాసవదా విజ్ఞప్తి

అహ్మదాబాద్, సెప్టెంబరు17—సెప్టెంబరు 19 న సమ్మె జరపాలన్న పిలుపును నిర్లక్ష్యం చేయవలసిందిగా భారతీయ రైల్వే ఉద్యోగుల జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎన్. ఆర్. వాసవదా కేంద్రప్రభుత్వోద్యోగులందరికీ విజ్ఞప్తి చేశారు.

సమ్మె తలపెట్టటం "అవివేకం" అని ఒక పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

కార్మికవర్గానికి సమ్మె నష్టదాయకం అవుతుంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటుంది ప్రజల్లో ప్రభుత్వ ఉద్యోగులపట్ల దురభిప్రాయం ఏర్పడుతుంది అని ఆయన అన్నారు.

మూడవ పేకమిషన్ ఏర్పాటు చేయాలన్న కోర్కెను బలపరచవలసిందిగా ఆయన ప్రభుత్వోద్యోగులను కోరారు.

అవసర ప్రాతిపదికపై వేతనాలు కావాలని కోరిక చాలా విపరీతపుకోర్కె. అది సమ్మతించబడటం అసాధ్యం అని ఆయన అన్నారు.

అవసర ప్రాతిపదికపై కనీసవేతనం నెలవారీ కనీసం రు. 100 కోట్లకు పైగా, ఏడాదికి అదనంగా ఖర్చుకాగలదని ఆయన వివరించారు. అయితే కనీసవేతనం వచ్చేవారికి సంబంధించి సంతమటుకే యీ లెక్క. పైవారికికూడా యీ సౌకర్యం ప్రసరిం ఇంక్రిమెంటు వ్యవలంటే భారం మరింతపెరుగుతుంది అన్నారు. ఇంతటి భారం ప్రస్తుతం ప్రభుత్వం భరించగల స్థితిలో లేదని సామాన్యవ్యక్తులకు కూడా యీ దేశంలో తెలిసిన విషయం అని శ్రీ వాసవదా పేర్కొన్నారు.

యజమాని ఖజానాస్థితిలో వుంటే, ఉద్యోగులు కనీసవేతనం కావాలని గట్టిగా కోరుటకు ఆస్కారం లేదని, అవసర ప్రాతిపదికపై వేతనం నిర్ణయించిన తీర్మానంలో వున్నదనీ, అందుచే అవసరం ప్రాతిపదికపై కనీసవేతనం కోర్కె "కావాలని కార్మికులను తప్పుత్రోవపట్టించే" ప్రయత్నమేనని ఆయన విమర్శించారు.

కెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సూపర్‌వైజర్స్ సంఘం వైముఖ్యం

సెప్టెంబరు 19న సంకల్పించిన సమ్మెతో తమకు ప్రమేయం లేదని టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల సంఘం (టిసా) ఒక తీర్మానం ఆమోదించినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలియచ్చేసిందని ఢిల్లీనుంచి పి. టి. ఐ. భోగట్టా.

—:o:—

వరద నిరోధక సమగ్ర పథకాలు

తయారు చేయాలని రాష్ట్రాలకు కె. ఎల్. రావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 : ప్రతి సంవత్సరమూ సంభవిస్తున్న వరదల నిరోధానికి సమగ్రమైన దీర్ఘకాలిక పథకాలను సిద్ధం చేయవలసిందిగా కేంద్ర నీటిపారుదల విద్యుత్ శాఖామంత్రి డా. కె. ఎల్. రావు నేడు రాష్ట్రాలను కోరారు.

ఈ సంవత్సరం సంభవించిన వరదల దృష్ట్యా వరదనిరోధకదళం అవసరతను గుర్తించవలసినదని కేంద్ర వరదనిరోధనస్థాయి సమావేశంలో ప్రసంగిస్తూ డా. రావు అన్నారు. ప్రమాద ప్రాంతాలలో వరదలనుగూర్చి హెచ్చరికలుచేసే స్థంభాలను నాటాలని గూడా ఆయన సూచించారు.

వరదనిరోధక పథకాలలో ప్రాధాన్యతల ప్రకారం నాల్గవ ప్రణాళికలో చేర్చవలసిన పనులేవో రాష్ట్రాలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. (యు. ఎన్. ఐ.)

తుంగభద్ర నీటిమట్టం

సెప్టెంబర్ 16 న తుంగభద్ర నీటి మట్టం 1631—60 అడుగులువున్నది.

రస్టన్ హారిజాంటల్ డిసిల్ ఇంజన్ మీదడబ్బు పెట్టిన దినమునుంచి మీ ఆదాయము ఎక్కువ చేయును. మీ పొలములు వర్షములు లేని కాలములలో కూడ నీటి పాడువల సదుపాయము పొందగలవు. మరియు, మీరు యీ ఇంజనును వెరకు రసము తీయుటకు, పిండి మరకు, నూనె తీయుటకు వుపయోగించి మీ ఆదాయమును అధికము చేసుకొనవచ్చును. పైన నూనె పోసి సరియయిన పరిస్థితులలోనుండిన మీ రస్టన్ పనిచేయుచు మిమ్మలను ఇతర పనులు చూచుకొనుటకు సావకాశము నిచ్చును.

నియ్యపుమర

నూనెగానుగ

గవర్నమెంటువద్ద నుండి రన సహాయముగాని, బ్యాంకునుండి అప్పుగాని చేసి ఇంజను కొనవచ్చును. 'గ్రీవ్స్' మీకు అప్పు త్వరితముగా వచ్చుటకు సహాయము చేసి మీకు ఇంజన్ ఎక్కడ కావలసిన అక్కడ దిగినదెచేదరు.

రస్టన్ పేరు జ్ఞాపక మువుంచుకొనండి — వ్యవసాయములో 50 సంవత్సరములకు పైగా అగ్రగణ్యత నొందినది.

సమ్మతమయిన 'రస్టన్' నుండి అధిక ఆదాయము

రస్టన్

GREAVES

అమ్మకము, సర్వీసు చేయువారు :
గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాస్ • అహమదాబాద్ • అసన్‌సోల్ • జయపూర్ • కాన్పూర్
బెంగళూరు • కోయంబత్తూరు • హైదరాబాద్ • భువనేశ్వర్ • పనాజీ • సాల్మా • గౌహతి.

RH-H-68-STEL

రస్టన్ డీలర్ల పేర్లు, అడ్రసులు :

* మెసర్స్ వీసన్ అండ్ కంపెనీ, 253/14, సైరోడ్, చిత్తూరు * ది అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్‌రోడ్, కాకినాడ * మెసర్స్ సర్కార్స్ లక్ష్మీ మిల్ స్టోర్స్, కాన్‌వెంట్‌వీధి, విజయవాడ—1 * మెసర్స్ శివ ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్ గుంటూరు — 1 * మెసర్స్ రిలయన్స్ ఇంజనీరింగ్ హౌస్, 15—5—18 అప్జల్‌గంజి, హైదరాబాద్ * మెసర్స్ జనరల్ ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ * మెసర్స్ ఎ. శ్రీనివాసులు, ఎ. రామకృష్ణ, ఖమ్మం * మెసర్స్ కాకతీయ ఇంజనీరింగ్ కార్పొరేషన్, జయప్రకాష్‌నారాయణరోడ్, వరంగల్లు * మెసర్స్ వందూరా టి. సరీక్, నిజామాబాద్ * మెసర్స్ ఎస్. వి. సుబ్బయ్య, పై. వి. నీలి, కడప, * మెసర్స్ భద్రి హార్డ్‌వేర్ మార్టు, గాంధి బజార్, అనంతపూరు.

మానసికంగా ఆశక్తులైన బాలలపట్ల హెచ్చు శ్రద్ధ

హైదరాబాద్ సభలో మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 17: మానసికంగా, శరీరకంగా లోపం కలిగిన పిల్లలను ప్రత్యేకంగా శ్రద్ధవహించి వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దుటకు క్షణ నివ్వటం అవశ్యకమని నిన్న సాయంకాలం ఇక్కడ మానసికంగా అశక్తులైన బాలల పునరుద్ధరణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పేర్కొన్నారు.

ఈ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పబడింది. ఈ కేంద్రం మానసికంగా అశక్తులైన పిల్లల భద్రత, పునరుద్ధరణల గురించి శ్రద్ధవహిస్తుంది. వారి శారీరక మానసిక ఆరోగ్యం గురించి కూడా విడివిడిగాను, సమష్టిగాను శ్రద్ధవహిస్తుంది. వారికి విద్యాబోధన గురించి కూడా యీ సంస్థ కృషి చేస్తుంది. ప్రస్తుతం యిందులో 30 మంది పిల్లలు వున్నారు.

శ్రీ నరసింహారావు తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

నాల్గవ ప్రణాళికలో సతి శిశువు పేదస్సు ప్రమాణాన్ని (ఇంటలిజన్స్ కోషెంట్) లెక్కకట్టి ఎవరెవరికి నియే విషయాలందు బుద్ధి బాగా పని చేస్తుందో కనిపెట్టి వారి అభివృద్ధికాన్ని సంపాదించుటకు సహాయ పడుటకు ఒక పథకం సంకల్పిం బడిందని ఆయన అన్నారు.

గత మూడు ప్రణాళికలలో శిశు సంక్షేమం కోసం ప్రణాళికలో పెట్టుబడి చెప్పబడిన మొత్తంతో పుష్కలటికీ, అవసరాలకు చాలా తక్కువ అని ఆయన అన్నారు. అందుచే పిల్లల అభివృద్ధి పిల్ల అవసరం అయిన శ్రద్ధ వహించుటకు వలనుపడలేదు. మానసికంగా, శరీరంగా అశక్తత కల్గిన పిల్లలను ప్రత్యేకంగా శ్రద్ధవహించి పెంచటం చాలా అవసరమని, ఈ విషయంలో ఇప్పటి కంటే బాగా శాస్త్రీయమైన విధానం అవలంబించాలని ఆయన అన్నారు.

సభకు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్నారు అధ్యక్షుడు వహించారు.

రాష్ట్ర శిశు సంక్షేమ మండలి అధ్యక్షులు శ్రీ పి.వి.జి. రాజు, సభ్యులకు స్వాగతం చెప్పుతూ, ఈ విధమైన సంస్థకు స్వచ్ఛందంగా సహాయం చేయటానికి ముందుకు రావటం ప్రజల నైతిక బాధ్యత అన్నారు. అనంతరం ఈ సందర్భంలో ప్రచురించబడిన పామ్‌ఫ్లెట్‌ను ఆయన ఆవిష్కరించారు.

మండలి సభ్యుడు కార్యదర్శి శ్రీ టూకూర్ వి. హరిప్రసాద్ సంక్షేమాలు చదివారు.

డాక్టర్ తిరుమలరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

కృష్ణా-గోదావరి జలాలవినియోగం

మైసూరు శాసనసభ్యులకు వీరేంద్ర పాటిల్ హితవు

బెంగుళూరు, సెప్టెంబర్ 17 : కృష్ణా, గోదావరి జలాల వివాదాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించాలని కేంద్రం నిర్ణయించినందువల్ల ఆ జలాలను మైసూరు వినియోగించుకొనుటపై శాసనసభ్యులు ఏమీమాట్లాడ కూడదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నిన్న రాష్ట్ర శాసనసభలో హెచ్చరిక చేసారు.

ఈ దశలో సభ్యులు ఏమి మాట్లాడినా మైసూరు ప్రయోజనాలకు దెబ్బ తగులగలదని ఆయన అన్నారు.

ఎస్. కె. బి. రహ్మాన్ ప్రభృతుల విడుదల

సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద నిర్బంధబెంగాల్‌లో. జక్య సంఘటన ప్రభుత్వం నిర్బంధించిన ఎస్. కె. బి.రహ్మాన్, మరి 30 మందిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు నిన్న ఉత్తరువు చేసింది.

పాకిస్తాన్‌తో రష్యా మైత్రీ సంబంధాలు

భారత్ ప్రయోజనాలకు అనుగుణంగా వుండగలవని ఢిల్లీలో మాస్కోబృందం హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:

పాకిస్తాన్‌తో సోవియెట్‌కు గల మైత్రిని, ఎలుకుబడిని ఎల్లప్పుడూ భారత్ ప్రయోజనాలకు అనుగుణంగా నే ఉపయోగించడం జరుగగలదని రష్యా ప్రతినిధివర్గంవారు నిన్న ఇక్కడముగిసిన ద్వైపాక్షిక చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

ఈ ద్వైపాక్షిక చర్చల సమాప్తి సందర్భంలో పత్రికాగోష్ఠి జరిగింది.

భారత—పాకిస్తాన్ సమస్యలను విడదీసి చూడటం లేకుండా, ఆ స్టేట్‌మెంట్ ప్రకటనకు అనుగుణంగా ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలన్న మాస్కో వైఖరిని సోవియెట్ ప్రతినిధివర్గం పునరుద్ఘాటించినట్లు కూడా తెలిపింది.

పాకిస్తాన్‌కు రష్యా అయుధ సహాయం స్వరూప స్వభావాలను ఉన్నత స్థాయిలో చర్చించేసినందువల్ల, ఈ చర్చలలో ఆ విషయాన్ని గురించి సోవియెట్ ప్రతినిధివర్గం ప్రస్తావించలేదు.

నిన్నటి చర్చలలో హాజరయినంతలో భారత—రష్యా సంబంధాలు, భారత్, రష్యా ప్రాంతాలు, ఆర్థిక సహకారం మొదలైనవి ప్రస్తావనకు వచ్చాయి. నేడు సంయుక్త ప్రకటన వెలువడుతుంది.

విజయవాడలో ఊరేగింపులపై నిషేధాజ్ఞ

విజయవాడ, సెప్టెంబర్ 17: ముందుగా అనుమతి పొందకుండా పట్టణంలో సభలు, పూరేగింపులు జరుపరాదని, లౌడ్‌స్పీకర్లను ఉపయోగించరాదని పట్టణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి.వి. నరసింహమూర్తి ఒక ప్రకట

నర్సాపురం మున్సిపాలిటీ

ప్రకటన

తేది 18-12-'67 నెం. 770, యస్. ఎ. గల ప్రభుత్వమువారి ఉత్తరువు అను పురస్కరించుకొని 31-5-68 తేదీగల 46 వ కౌన్సిలు తీర్మానములో ది 1-9-68 నుండి నర్సాపురం మున్సిపల్ యేరియాలో విధించతలపెట్టి, అట్టి విధింపుపైన యేవైన ఆక్షేపణలుగాని, అభ్యంతరములుగాని యున్నచో తెలుపుకొనవలసి నదిగా కోరుతూ, ది 18-6-'68 తేదీగల "ఆంధ్రజ్యోతి" దినపత్రికలోనూ, తదితర స్థలములలోను ప్రచురణ కాబడిన వివిధరకములైన ప్రకటనలపై పన్నులు యీ క్రింద షెడ్యూలులో సూచించిన కనిష్ట రేట్ల ప్రకారము 1-10-'68 తేదీనుండి విధింపుటకు కౌన్సిలువారి 30-8-'68 తేదీగల 127 వ తీర్మానములో భాయపరచి వందున, అనిధముగా నర్సాపురం మున్సిపల్ యేరియాలో వివిధములైన ప్రకటనలపై పన్నులు 1-10-68 తేదీనుండి 1965 వ సం.వు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 81(బి), 83, 114 నుండి 119 సెక్షనులు మరియు వానిక్రింద జారీ కాబడిన నిబంధనల ప్రకారము విధించబడునని యీమధ్యమందికి గూడ ప్రకటనద్వారా తెలియజేయడమయినది.

వరుస నెం.	వివరములు	సం.నకు విధింప నుద్దేశింప బడిన పన్నురేటు
1.	భూమిమీద యిండ్లు, భవనములమీద, గోడలమీద, బోర్డులమీద, ప్రేమ్‌సైన, స్తంభములమీద కట్టడములు వగైరాలమీద దీపాలంకరణలేని ప్రకటనలకు :	
	(ఎ) ఒక చ. మీటరు పరిమాణములోపు.	రు. 6-00
	(బి) ఒక చ. మీ. మించి 2½ చ. మీ. పరిమాణములోపు.	రు. 9-00
	(సి) ప్రతి అదనపు 2½ చ. మీటర్లకు, అందలి భాగమునకు.	రు. 9-00
2.	ఎద్దులతో, గుర్రములతో లేక యే యితర జంతువులచే లాగబడువాహనములమీద, మనుష్యులచే సైకిళ్లు మరియు యే యితర వాహనములచే లేక ట్రామ్ కారుచే మోయబడు దీపాలంకరణలేని ప్రకటనలకు :	
	(ఎ) 5 చ. మీ. పరిమాణములోపు.	రు. 36-00
	(బి) ప్రతి 5 చ. మీటర్లు లేక అంతకు తక్కువ.	రు. 36-00
3.	వాహనములచే మోయబడు దీపాలంకరణగల ప్రకటనల బోర్డులకు :	
	(ఎ) 5 చ. మీటర్లు పరిమాణములోపు.	రు. 60-00
	(బి) ప్రతిఅదనపు 5 చ. మీటర్లు లేక అంతకుతక్కువ	రు. 60-00
4.	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ లేని ప్రకటనలకు, బోర్డులకు :	
	(ఎ) ఒక చ. మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు.	రు. 9-00
	(బి) ఒక చ. మీటరు మించి 2½ చ. మీటర్లు విస్తీర్ణములోపుగల ప్రతి ఒక బోర్డునకు.	రు. 15-00
	(సి) ప్రతిఅదనపు చ. మీటరు లేక అందలి భాగమునకు.	రు. 6-00
5.	ఇరువైపుల మనుష్యులుండి మోయబడు దీపాలంకరణగల ప్రకటనల బోర్డులకు :	
	(ఎ) ఒక చ. మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు.	రు. 12-00
	(బి) ఒక చ. మీ. విస్తీర్ణము మించి 2½ చ. మీ. విస్తీర్ణములోపుగల ప్రతి ఒక బోర్డునకు.	రు. 18-00
	(సి) ప్రతిఅదనపు చ. మీ. లేక అందలి భాగమునకు.	రు. 12-00
6.	భూమిమీద యిండ్లు, భవనములమీద ప్రేములపైన బోర్డులమీద, గోడలమీద, స్తంభములమీద కట్టడములు వగైరాలమీద దీపాలంకరణంగల ప్రకటనలకు.	
	(ఎ) 0-20 చ. మీ. పరిమాణములోపు.	రు. 6-00
	(బి) 0-20 చ. మీ. మించి 0-50 చ. మీ. పరిమాణములోపు.	రు. 15-00
	(సి) 0-50 చ. మీ. మించి 2-50 చ. మీ. పరిమాణములోపు.	రు. 18-00
	(డి) ప్రతి అదనపు 2-50 చ. మీ. లేక అందలి భాగమునకు.	రు. 18-00
7.	పబ్లిక్ ప్రదేశములలో లాంతరు స్లైడ్లు ద్వారాగాని లేక ఆమారిరి యే యితర పద్ధతులవలనగాని ప్రజలకు తెరపై ప్రదర్శింపబడు ప్రకటనలకు :	
	(ఎ) 0-50 చ. మీటరు పరిమాణములోపు.	రు. 36-00
	(బి) 0-50 చ. మీ. మించి 2½ చ. మీ. పరిమాణములోపు.	రు. 36-00
	(సి) ప్రతి అదనపు 2½ చ. మీ. లేక అందలి భాగమునకు.	రు. 36-00
8.	వీధుల కడ్డముగా పైన వ్రేలాడతీయు దీపాలంకరణ లేని ప్రకటనలకు :	
	(ఎ) ఒక చ. మీటరు పరిమాణములకిపు.	రు. 6-00
	(బి) ఒక చ. మీటరు మించి 2½ చ. మీ. పరిమాణములోపు.	రు. 9-00
	(సి) ప్రతి అదనపు 2½ చ. మీ. లేక అందలి భాగమునకు.	రు. 9-00
షరా:	- సెక్రటరీ గారిచే నిర్ణయింపబడిన ప్రదేశముల పన్నుగాక 8వ అయిటమునందు చూపబడిన పన్ను అదనము.	
9.	అడ్వర్టయిజరు పేరుకలిగి "అడ్డికివ్వబడును" అని వ్రాసి, దీపాలంకరణ లేని ఖాళీబోర్డు వుంచుటకు :	
	(ఎ) ఒక చ. మీ. పరిమాణములోపు.	రు. 3-00
	(బి) ఒక చ. మీ. మించి 2½ చ. మీ. పరిమాణములోపు.	రు. 5-00
	(సి) ప్రతి అదనపు 2½ చ. మీ. లేక అందలి భాగమునకు.	రు. 5-00
10.	వేలం జరుగు ప్రదేశములోని బోర్డులు కాకుండా వేలం జరుగు ప్రదేశముయొక్క పరిసర ప్రాంతములో ఒకటిన్ని, మున్సిపల్ లాంపు పోస్టున ఒకటిన్ని వెరసి రెండు బోర్డులకు మించకుండా పెట్టుకొనుటకు వేలందారునకు పర్మిషన్ యిచ్చుటకు. (మునిసిపల్ లాంపుపోస్టునకు బోర్డు తగిలించినందు కయ్యే అద్దెతోసహా.)	రు. 72-00
11.	లచ్చుచేయబడిన ప్రకటనలు ప్రదర్శించినందుకు :	
	(ఎ) 60-96 సెం. మీ. × 91-44 సెం. మీ. (మొదటి వందకు)	రు. 30-00
	తరువాత వందకు	రు. 15-00
	ప్రతి అదనపు వందకు	రు. 12-00
	(బి) పై సైజులకంటే పెద్దప్రకటనలకు దామాషా పెంచినరేటు విధింపబడును.	

1965 వ సం.ము ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 114 నుండి 119 వరకు గల సెక్షనుల ననుసరించి జారీచేయబడిన నిబంధనలలోని 6 వ నిబంధన ననుసరించి షెడ్యూలు-I లో ప్రకటనలకు విధించిన పన్ను కాకుండా సదరు ప్రకటనల నిమిత్తం మునిసిపల్ రోడ్డుప్రక్కలు, రోడ్డుమార్జినులు మున్సిపల్ స్థలములు ఉపయోగించినందుకు బోర్డుల కొంతలనుబట్టి అదనముగా యీ క్రింద షెడ్యూలు-II లో నమోదు చేసిన ప్రకారం ఫీజు వసూలు చేయబడును.

షెడ్యూలు II

చ. మీటరు లేక అందలి భాగమునకు సం.రమునకు.	రు. 4-00

1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము 114 నుండి 119 వరకుగల సెక్షనుల ననుసరించి జారీచేయబడిన నిబంధనలలోని 19(1) నిబంధన ప్రకారం రిజిస్టరు చేయించుకొను అడ్వర్టయిజింగ్ యేజంట్లనుండి యీ దిగువ నుదహరించబడిన ఫీజు ధరావతు వసూలు చేయబడును.

షెడ్యూలు III

రిజిస్ట్రేషన్ ఫీజు సం.నకు.	రు. 10-00
రిజిస్ట్రేషన్ పునరుద్ధరణకు సం.నకు.	రు. 10-00
సెక్యూరిటీ డిపాజిట్టు.	రు. 200-00

(సం.) పి బాలకృష్ణారావు,
సెక్రటరి.

తేది: 31-8-68.

ఆకాశవాణి

తెనుగులో వార్తలు: ఉ.7-00 మ. 1-50, సా.7-00. ఆంగ్లంలో వార్తలు ఉ.6-40. 8-00 మ.1.30, సా.6-00, రా.8-00

గురువారం, సెప్టెంబరు 19

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని దేవికీర్తనలు 7.30 సంస్కృత పాటము 7.45వాద్య సంగీతం 7.55 సూక్తి ముక్తావళి 8.30 గాత్రం

మ:—11.45 మాధ్యమిక పాటశాలలకు. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 టి. ఎల్. సమాచారం: గాత్రం 1.40 చిత్రసీమ.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.30 బాలవిహార్ 7.15 సాగర మథనం 7.30చిత్రసీమ 7.45 రాగం, తానం, పల్లవి 8.30 సరిచయ సంగీతం 8.45 లలిత సంగీతం 10.00 వీణ 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప:—333.3 మీ)
విశాఖపట్నం:—322.6 మీ
సా:—5.55 నుండి రా:—10.40 వరకు.

(283 మీ)

మ:—2.00 వేణువు 2.20 వేణువు 2.30 ప్రాథమిక పాటశాలలకు 2.50 సుగం సంగీత్.

సా. 7.30 లస్కీపసంద్ 8.00 శ్రీనాథ్ కే గద్యఎగ్జామ్ 8.15 శాస్త్రీయ సంగీత్8.40 వేణువు 9.00 చిత్రపట్ సే 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పసలు 7.30 సంస్కృత పాటము 7.45 హరిత్యాగ శంకరరామ నరసింహశాస్త్రి.

మ:—11.45 మాధ్యమిక పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 హరి త్యాగ శంకరరామ నరసింహశాస్త్రి.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.15 బాలవిహార్ 6.30 చిత్రతరంగిణి 7.15పంట సీమలు 7.45 రాగం, తానం, పల్లవి 8.40 గానసుధ 10.00 మధురై మణి అయ్యర్ 10.35 జనగణమన.

మద్రాసు ఎ

(416.7 మీ)
416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 7.00 వాద్య సంగీతం 7.30 సి. సరోజ, సి. లలిత గాత్రం 8.45 గీతమంజరి 9.15 ఎ. రంగమణి గాత్రం 10.00 ఆర్. ఎస్. సుందరం గాత్రం 10.30 మధుర గీతం

మ. 12.00 చిత్రగానం 12.30 ఆర్. ఎస్. సుందరం గాత్రం 1.00 ఎ. రంగమణి గాత్రం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 కార్మికుల కార్యక్రమం 6.45 చిత్రగానం 8.00 దేవకీ రంగస్వ, గాత్రం 9.30 ఎస్. నరసింహులు 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

ప్రాంతీయ భాషల సత్వర అభివృద్ధి

కేంద్రవిద్యామంత్రి త్రిగుణసేన్ ఉద్ఘాటన

లివేంద్రం, సెప్టెంబర్17— నిన్న, ఏకీ పాలనతో ప్రాంతీయభాషల వినియోగ విధానానికి దేశం ఇప్పుడు కట్టుబడి వున్నదని, అందువల్ల ఈ భాషలను త్వరగా అభివృద్ధి చేయడం అవసరమని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నిన్న ఇక్కడ అన్నారు.

అనువాదాలు, సువులిక గ్రంథాల ప్రచురణ, మళయాళం భాష అభివృద్ధికోసం కేరళ ప్రభుత్వం నెలకొల్పిన రాష్ట్ర భాషల సంస్థకు ప్రారంభోత్సవంచేస్తూ, భారతీయ భాషలు అభివృద్ధి చెందాలంటే, స్వభాషలో బోధనకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడాలని ఆయన పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరలో ప్రాంతీయ భాషలలో చాలినంత ఎక్కువ సంఖ్యలో గ్రంథాల ప్రచురణ కూడా అవసరమని ఆయన చెప్పారు.

వివిధ భాషలలో పారిభాషికపదకోశాలను తయారు చేయడం ముఖ్యమనీ, శాస్త్రీయ, సాంకేతిక పదజాలం తయారీ సంఘం రూపొందించిన పదాలకు సమానమైన మళయాళం పదాలను కనుగొనడం ఈ సంస్థ అధ్యాయలో ఒకటి కావటం తమకు సంతోషం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

పిల్లలకు ఒక అంశంపై విజ్ఞానం కలుగజేయాలంటే, మాతృభాషలో బోధన జరపడం అత్యవసరమని తాము విశ్వసిస్తున్నామని కేంద్ర విద్యామంత్రి చెప్పారు.

విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులు ప్రాంతీయ భాషలలో సమర్థంగా బోధించగలగడానికి గోష్ఠులు, వేసవి పాటశాలలు మొదలైనవి నిర్వహించడంలో అత్యవసరమని ఆయన అన్నారు.

ఇంగ్లీషువంటి విదేశీ భాషలో బోధించడం కన్నా మాతృ భాషలో బోధించడం మరింత కష్టమని ఆయన చెప్పారు. బోధన ఇంగ్లీషులో జరిపినట్లయితే, భాషకు సంబంధించిన అడ్డంకుల కారణంగా విద్యార్థులు బోధించే ప్రశ్నలు వేయలేక పోతారని, అందువల్ల అధ్యాపకులు పాటాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి రావలసిన అవసరం వుండదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాంతీయ భాష బోధనా భాష అయితే అధ్యాపకునికి గల ఈ అయాచిత ప్రయోజనం అదృశ్యమై పోతుందని ఆయన పేర్కొన్నారు.

భాషా సంస్థల ఏర్పాటును గురించి 1966 నుంచి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని, వీటిస్థాపన యికపై వాయిదా వేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు. ఇలాంటి సంస్థల నెలకొల్పడానికి ముందుకు వచ్చిన కొద్ది రాష్ట్రాలలో కేరళ ఒకటని ఆయన చెప్పారు. దీని అభివృద్ధికి కేంద్రం సహాయ పడగలదని ఆయన హామీ యిచ్చారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, మళయాళం సాహిత్యం అభివృద్ధికి ఈ సంస్థను స్థాపించడంతో, మళయాళ బోధనా భాష చేయడంపై వివాదాలన్నీ అప్రస్తుతమై పోయాయన్నారు. మాతృ భాషతో విద్య నేర్పాలంటే ఇతర భాషలు నేర్పరాదని అర్థంకాదనీ, హిందీ తమిళం, ఇంగ్లీషు వల్ల కేరళవాసులకు శత్రుత్వమేమీ లేదని ఆయన వివరించారు. అయితే కేంద్ర స్కూళ్లలో హిందీనుబోధన భాష చెయ్యడం వంటి చర్యలవల్ల హిందీ పట్ల శత్రుభావం నెలకొనేందుకు ఎంతో అవకాశం కలదని ఆయన చెప్పారు.

అనువంధాన భాష విషయం ప్రస్తావిస్తూ హిందీని అనుసంధాన భాష చేయాలంటూ ఒక వివాదం పారంభిస్తే "అనుసంధానమే వుండదు"ని ఆయన అన్నారు.

నంబూద్రిపాద్ రష్యా పర్యటన

తిరువేంద్రం, సెప్టెంబర్ 17: కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, రాష్ట్ర పరిశ్రమలమంత్రి టి. వి. థామస్‌ల రష్యా పర్యటన యీ నెలలో జరుగవచ్చినదేనని వాయిదావేసుకున్నారు. దేశంలో తమకు గల కార్యక్రమాల ఒత్తిడి రష్యాలో దారుణంగా వుండే అక్టోబర్ చలి యిందుకు కారణాలని మంత్రి శ్రీ థామస్ విలేకరులకు వివరించారు. ఈ పర్యటన వచ్చే జనవరిలో జరుగగలదని కూడా మంత్రి ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది కోర్కెలు

మార్క్సిస్టుపార్టీ సమర్థన:

ఆర్డినెన్సు ఉపసంహరణకు విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 17 — కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సు వెంటనే ఉపసంహరించుకుని, కేంద్రప్రభుత్వోద్యోగుల కోర్కెలను ఆమోదించాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) పొలిట్‌బ్యూరో నిన్న ఇక్కడ చేసిన సర్క్యులేషనులో కోరింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులు సెప్టెంబరు 10 న తలపెట్టిన ఒకరోజు సమ్మెను నిషేధించడానికి కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం 'రక్షణసమ్మె' ఆర్డినెన్సును జారీ చేసింది. దేశంలోని వామపక్ష ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఈ అరి నెన్సు పట్ల నిరసన తెలిపినవని, కాంగ్రెసు నాయకత్వాన గల ఐ. ఎన్. టి. యు సి అనుబంధ సంఘాలు మినహా మిగతా సంఘాల ఉద్యోగులు ఈ ఆర్డినెన్సును వ్యతిరేకించి సమ్మెచేయడానికే కృతనిశ్చయంతో వున్నారని పొలిట్ బ్యూరో తెలిపింది.

ఉద్యోగుల కోర్కెలను సంతృప్తి పరచడానికి బదులు ఉద్యోగులను, వారి సంఘాలను అణచివేయడానికి ప్రభుత్వం నిర్ణయించినదని, కాంగ్రెసు ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యతిరేక వైఖరి చేపట్టినందున, ప్రైవేట్ రంగం సంస్థలు కూడా తమ కార్మికుల పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నవని పొలిట్ బ్యూరో అన్నది.

విజయదశమికి శ్రీ శృంగేరికి యాత్ర

విజయవాడ నుంచి 23 9 68 న బయలుదేరును.
15 రోజులు. రెండు పూట్ల భోజనంతో సహా రు 135 00
మహానంది, బెంగుళూరు, మైసూరు, బేలూరు, శృంగేరి, ఉడిపి, ఉగ్‌ఫాల్స్, గోకర్ణం, హంపి, శ్రీశైలం మీదగా 8 వ తేదీన విజయవాడ చేరును.
దేవీ నవరాత్రులలో శృంగేరి శారదాంబకు జరుగు విశేష పూజలు చూచుట మహాద్భాగ్యము వెళ్లదలచినవారు రు. 70/— అడ్వాన్సు వెంటనే పంపి పేరు నమోదు చేసుకోవలెను.
ఆర్గనైజరు: గుర్లపల్లి వెంకటేశ్వర్లు
శ్రీ శృంగేరి యాత్రా సర్వీసు
నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగరం, విజయవాడ—3
ఫోన్: పి. పి. 4063, 6489, 7451 టెలిగ్రాం: RADIOSTORE
పర్వదినములలో శ్రీ శృంగేరికి బస్సు నడుపు బడును.

ట్రాన్సిస్టర్లు

రు.45/—లాభం పొందండి. రు.120/— లకే 3 బ్యాండ్ పోర్టబుల్ "Prince" ట్రాన్‌సిస్టర్ కొనవచ్చును. (దీని అసలు వెల రు. 165/—) దేశీ మరియు అర్జెంటు సంప్రదింపు మన్నాము. (20+3)
Satish Company
Post Box No. 1256, Delhi-6.

హోమియోపతి

ఇంగ్లీషులోనుతెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ నిర్వహిస్తాము. వైద్యవిద్యార్థులకు, ప్రభుత్వముచారి 'B' లిస్టు పేపరు సంపాదించ సందిగ్ధులగు కొరకు గదిమిత్రి తయారుచేయబడినది. వివరమునకు తెలుగు ప్రస్పెక్టస్ కొరకు ఈ దిగువ వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి
6, స్ట్రింగరు వీధి, మద్రాసు—1.

శ్రీ కె. వి. రాజన్ D. F. H. (London), G.M.I.E.E. (London). వీరు మద్రాసు లవి పెయింట్సు & కెమికల్స్ లిమిటెడ్ యొక్క సర్వీసు మేనేజరు. మరియు రిటైర్డ్ జనరల్ మేనేజరు (కే వి ఎస్. కే. దొరైస్వామి నాయుడు, ఎం.ఎ., వారి కుమారులు పెయింట్సు తయారీలో అడుగడుగ సాంకేతిక విధానములు నూతన తమ కొలతల రేటర్లయిన ది యునైటెడ్ పెయింట్స్ కంపెనీ లిమిటెడ్, లండన్ వారితో విజయవంతముగా సంప్రదింపులు జరిపి, వ్యాపారవిషయమై యూరోపు, మధ్య ప్రాచ్య దేశాలందు పర్యటించి, ఈనెల 13 తేదీన స్వదేశమునకు తిరిగి వచ్చిరి.

ఎం. సి. సి. జట్టులో డి. ఒలివిరాకు స్థానం

దక్షిణాఫ్రికాలో పర్యటించే ఇంగ్లండ్ జట్టు విషయంలో తుది నిర్ణయం

లండన్, సెప్టెంబర్ 17:

దక్షిణాఫ్రికాలో పర్యటించే ఇంగ్లాండ్ క్రికెట్ జట్టులో డి ఒలివిరాను తిరిగి చేర్చుకున్నారు.

మొదట ఒలివిరాను ఈ జట్టు నుంచి ఉపసంహరిస్తూ ఎం. సి. సి. తీసుకున్న నిర్ణయంపై జాతి విచక్షణ చూపుతున్నారని తీవ్ర విమర్శలు రావడంతో వారు తమ నిర్ణయం మార్చుకున్నారు.

నీగ్రోలు, శ్వేతజాతీయులు కలసి క్రికెట్ ఆడడాన్ని వ్యతిరేకిస్తున్న దక్షిణాఫ్రికా జాతి విచక్షణ శాసనాలకు ప్రభుత్వం లొంగిపోయి ఒలివిరాను మొదట ఉపసంహరించిందని పత్రికలలోను, పార్లమెంటులోను తీవ్ర విమర్శలు వచ్చాయి.

అయితే ఒలివిరాను తిరిగి చేర్చుకున్నట్లు ఎం. సి. సి. నిన్న రాత్రి ప్రకటించింది. ఒలివిరాను ఉపసంహరించినపుడు "న్యూస్ ఆఫ్ ది వరల్డ్" అనే పత్రిక తన విలేఖరిగా పర్యటించేందుకు నియమించి, వివాదాన్ని మరింత ప్రజ్వలింపచేసింది.

దక్షిణాఫ్రికా ప్రధాని హెూర్‌స్టర్ ఒలివిరాను విలేఖరిగా పర్యటించేందుకు తాము అనుమతించబోమని సూచించారు. కొందరు వ్యక్తులు సంస్థలు, తమ వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి తాము అనుమతించమని ఆయన అన్నారు.

ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. పర్ణ విచక్షణ లేకుండా ఆటగాండ్రందరికి సమాన ప్రతిపత్తి కల్పించనిచో దక్షిణాఫ్రికా పర్యటనను తాము రద్దు చేసుకోగలమని ఎం. సి. సి. ప్రకటించింది.

అంతర్ పాఠశాలల అథ్లెటిక్ పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 17: నిన్న ఇక్కడ లాల్‌బహదూర్ స్టేడియంలో ముగిసిన ఆంధ్రప్రదేశ్ అంతర్ పాటశాలల అథ్లెటిక్స్ పోటీలో 105 పాయింట్లతో రైల్వే బాలుర హైస్కూలుకు బాలుర ఛాంపియన్‌షిప్, 102 పాయింట్లతో నారాయణగుడా ఎం. పి. హెచ్. ఎస్. కు బాలికల ఛాంపియన్‌షిప్ లభించింది.

బాలికలలో డి. సరలక్ష్మి (మెనో నైట్ (బదరన్ స్కూలు) బాలురలో ఎస్. జి. ఘోష్ (రైల్వే బాలుర స్కూలు) లకు ఉత్తమ అథ్లెటిక్స్‌గా పతకాలు లభించాయి. ఈ పోటీలో 13 కొత్త రికార్డులు నెలకొల్పబడినవి.

భావనగర్, సెప్టెంబర్ 17 : గుజరాత్ వరదపీడిత ప్రాంతాలను పర్యటిస్తున్న శ్రీ మొరార్జీదేశాయ్‌మొన్న భావనగర్ జిల్లా పర్యటించారు. శ్రీ మొరార్జీతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కూడా ఉన్నారు. వల్లభాయిపురంలో కొంతమంది కమ్యూనిస్టులు ధరలుతగ్గించాలి నే నినాదాలతో మొరార్జీ ఎదుట నల్లబెండాల ప్రదర్శన చేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667, 5226.

ఇక్కడ కత్తిరించండి

ప్రవేశ పత్రము

లైఫ్‌బాయ్-మర్ఫీ బంతి ఎక్కడ పోటీ

ఆదికుటుంబంలో అందరికీ ఉల్లాసకరమైన వినోదం ...ఆనందించదగిన పోటీ. లైఫ్‌బాయ్-మర్ఫీ 'బంతి ఎక్కడ పోటీ' చిత్రమును బాగా చూడండి, మీకు బంతికని పించదు—బంతి ఎక్కడుంది?

మీరు చేయవలసిందల్లా ఇంతే:

1. బంతి ఎక్కడ వున్నదని మీరు ఊహిస్తూంటే ఆ స్థానమునందు X ఈ గుర్తు పెట్టండి. తప్పు X గుర్తులు ఎవరివి బంతి వుండే సరియైన స్థానమునందుంటాయో వారి నుండి గెలువుదారులు ఎంచబడతారు. 2. ఇప్పుడు, చురుకైన ఆరోగ్యవంతంగా వుండే జనులకు ఎందుకు లైఫ్‌బాయ్ ముఖ్యంగా కావలెనో తెలుపుచూ ఈ చిత్రమునకు అనువైన శీర్షికను వ్రాయండి (పదివదములకు మించకుండా వుండవలెను). 3. ఈ వాక్యమును పూర్తి చేయండి (10 పదములకు మించ కుండా) "నేను ఒక మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా...4. ప్రతీ ప్రవేశపత్రము తోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూతలను రుద్దిగా జత పరచవలెను. 5. ప్రవేశపత్రములను పంపండి, ఆయితే, ప్రతీ ప్రవేశపత్రముతోను రెండు లైఫ్‌బాయ్ కాగితపు సైమూతలను రుద్దిగా జత పరచవలెను. 6. ఏ ప్రవేశపత్రమునైనా సరే ఎక్కడ మంచి గెలువుదారులవ్వగలరు, సరళ అభిమాన విలువ రోలను గెలువుదారులకు సమానంగా పంచబడును. 7. మొదటి, రెండవ, అభిమానములను గెలిచిన వారి పేర్లు ఈ పోటీ ముగింపు తేదీ తరువాత రెండు మాసములోగా ప్రచురుల చిన వార్తా పత్రికలలో ప్రచురింపబడును. గెలువుదారులందరికీ పోస్టు ద్వారా తెలుపబడును. 8. హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ మరియు మర్ఫీ ఇండియా లిమిటెడ్ వారి ఉద్యోగులు, వారి ఆధారపడ్డ బంధువులు మరియు వారి కుటుంబముల తప్ప అందరికీ ఈ పోటీలో పాల్గొనవచ్చును. 9. ప్రవేశపత్రములను పంపవలసిన తుది తేదీ కంపెనీ వారి ఏకైక నిర్ణయానుసారం పొడిగింపబడవచ్చును.

రూ. 30,000 మించిన విలువ గల మర్ఫీ ట్రాన్సిస్టర్లను గెలవండి!

■ 10 మొదటి బహుమానాలు...మర్ఫీ 'ఫుసాఫిర్' ■ 15 రెండవ బహుమానాలు...మర్ఫీ 'మినిమాస్టర్ 3'
■ 25 మూడవ బహుమానాలు...మర్ఫీ 'మిగ్-2' ■ 100 ప్రోత్సాహక బహుమానాలు...మర్ఫీ 'మున్నా'



ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఫొటోగ్రాఫర్

ఆరోగ్యానికి లైఫ్‌బాయ్

పేరు .....
చిరునామా .....
.....
వూరు ..... రాష్ట్రం .....
చిత్రము గురించి లైఫ్‌బాయ్ శీర్షిక .....
పూర్తి చేయవలసిన వాక్యము "నేను మర్ఫీ ట్రాన్సిస్టర్‌ను కలిగియుండవలెనని నా అభీష్టం, ఎందుకనగా .....
.....

త్వరపడండి! నేడే పాల్గొనండి! ముగింపు తేదీ: 1968 డిసెంబర్ 31

ఇక్కడ కత్తిరించండి